స్థాపితము 1926 రిజిస్టరు నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం,ఏ

సంపుటి: 14 సంచిక: 233 :: హైదరాబాద్, బుధవారము 6 - 9 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

పూనా వరదల్లో పాడైన కేంద్రాహార నిల్వలు

న్యూఢిల్లీ, సెప్టెం 5

పూనాలో ఉంచబడిన కేంద్ర ఆహార నిలువల్లో 6268 టన్నుల ధాన్యం ఇటీవలి వరదల్లో పాడై వాడకానికి కొరగాకుండా పోయినాయని అందువల్ల స్టాక్సు ఉత్పత్తిదారులకు యిందులోని 2922 టన్నుల ధాన్యం 82 వేల రూపాయలకు అమ్మబడిందనీ నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు డిప్యూటీ ఆహారమంత్రి ఎ ఎం. థామస్ తెలియజేశారు. పూనాలో ఉన్న కేంద్ర ఆహార నిల్వలు జులై 12 నాటికి 7091 టన్నులనీ వాటి విలువ 41.55 లక్షలనీ కూడా ఆయన అన్నారు.

101511

నేపాల్ రాజుకు పాకిస్తాన్ అత్యున్నత బిరుదు పతకం

కరాచీ, సెప్టెం 5: సెప్టెంబరు 10నుండి పాకిస్తాన్‌లో పర్యటించనున్న నేపాల్ రాజు మహేంద్రకు నేపాల్ ప్రజల అభ్యున్నతికై కావించిన ప్రశంసనీయ కృషిపట్ల పరిగణన పూర్వకంగా అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ పాకిస్తాన్ అత్యున్నత సివిల్ గౌరవ బిరుదు పతకం "నిషానీ పాకిస్తాన్"ను స్వయంగా అందజేయనున్నట్లు తెలుస్తున్నది భారతదేశంలోని నేపాల్ రాయబారి శ్రీ నరప్రతాప షాపా నేడు పాకిస్తాన్‌లో కూడా రాయబారిగా తన పత్రాలు అయూబ్‌ఖాన్‌కు అందజేయనున్నాడు.

అంతర్జాతీయ ప్రతిష్టంభన తొలగింపునకు నెహ్రూ శాంతదేత్యం



గత నెల 31వ తేదీన నర్సింగ్ కళాశాల తొలి వార్షికోత్సవం జరిగింది' దీనికి రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షత వహించారు. ఈ చిత్రములో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తుండటాన్ని చూడవచ్చును.

మెరిట్ విద్యార్థులకు ఉపకార వేతనాలు

కేంద్ర విద్యా మంత్రిత్వ పథకానికి ప్రభుత్వ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5

మెరిట్ లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఉపకార వేతనాలిచ్చేందుకై కేంద్ర విద్యా మంత్రిత్వము రూపొందించిన జాతీయ ఉపకార వేతనాల పథకాన్ని భారత ప్రభుత్వం అంగీకరించింది.

ఈ పథక ప్రకారం 1800 పోస్టు మెట్రిక్, 400 పోస్టు ఇంటర్ మీడియేట్, 200 పోస్టు గ్రాడ్యుయేట్ ఉపకార వేతనాలు 5 సంవత్సరాలకై 1961-62 నుండి ప్రారంభింపబడతాయి. తృతీయప్రణాళికా కాలంలో యీ పథకం క్రింద 890 లక్షలు ఖర్చు కాగలవని అంచనా వేయబడింది.

నెలకు 500 అంతకు తక్కువవదాయంగలవారి పిల్లలకు పూర్తి వేతనాలు 500 నుండి 1000 వరకు ఆదాయంకలవారి పిల్లలకు అర్ధఉపకార వేతనాలు యివ్వబడును. విద్యార్థి దశలో ప్రభుత్వం నుండి ఋణము పొందిన ఉద్యోగకాలంలో తిరిగి చెల్లించుటకు వీలుగా ఒక పథకాన్ని కేంద్ర విద్యా మంత్రిత్వము రూపొందిస్తున్నది. విద్యార్థులు అధ్యాపక వృత్తిని స్వీకరించుటకు ప్రోత్సాహ మిచ్చేందుకై యీ ఋణ ఉపకార వేతనాలు తిరిగి చెల్లించబడునపుడు ఉద్యోగము చేసిన ప్రతి సంవత్సరంపై 1 శాతం రిబేట్ నిచ్చుటకు వుద్దేశించ బడింది.

ఒక వేయికి పైబడి ఆదాయం కలతలిదండ్రుల పిల్లలు యీ వేతనాలకు అనర్హులు. కానివారికి మీన్స్ టెస్టు లేకున్న ఉపకార వేతనాలు లభించియుండేవని సర్టిఫికెట్లు యివ్వబడతాయి. ఈ సర్టిఫికెట్లు వారు ఉన్నత చదువులకు వెళ్ళేందుకై హక్కును కల్పిస్తాయి. మీన్స్ టెస్టుకులోబడి ప్రతి రాష్ట్రంలో బోర్డులు, విశ్వవిద్యాలయాలు వార్షికంగా నిర్వహించు పరీక్షా ఫలితాలను బట్టి మెరిట్ ఉపకార వేతనాలివ్వబడతాయి. పథకాన్ని సమీక్షించుటకు, అవసరమైన సలహా లిచ్చుటకు ఒక కేంద్ర బోర్డు కూడ యేర్పాటుచేయ బడుతుంది. ఇంతవరకు అమలులోఉన్న వివిధ ఉపకారవేతనాల పథకాలతో జాతీయ ఉపకార వేతనాల పథకం సంలీనం చేయబడుతుంది.

హిందుస్తాన్ నౌకా నిర్మాణ కేంద్ర కార్మికుల సమ్మెవిరమణ

విశాఖపట్నం, సెప్టెంబర్ 5

24 రోజులనుండి కొనసాగుతున్న హిందుస్తాన్ నౌకానిర్మాణ కేంద్ర కార్మికుల సమ్మె నేడు ఉదయం విరమింపబడింది. కార్మికులందరూ పనిలో చేరారు.

నేటిఉదయం సమావేశమైన కార్మిక సంఘ జనరల్ బాడీ సమ్మెను విరమించుటకు నిర్ణయించినందున కార్మికులంతా పనిలో చేరుట జరిగింది.

ఆగస్టు 12 న ప్రారంభమైన యీ సమ్మెను పారిశ్రామిక ట్రిబ్యునల్‌కు ఆగస్టు 16 న నివేదించగా సమ్మె అక్రమమైనదని ఆగస్టు 19 న ట్రిబ్యునల్ తీర్పు నిచ్చింది.

ఢిల్లీలోని చైనీయులు

న్యూఢిల్లీ, సెప్టెం 4

ఈనెల ఆగస్టు 22 వ తేదీకి ఢిల్లీలో నివసిస్తున్న చైనీయుల సంఖ్య 342అనీ అవాంఛనీయమైన కార్యకలాపాల్లో పాల్గొంటున్నందుకునడుస్తున్న సంవత్సరంలో ఇంతవరకు ఢిల్లీలోని చైనీయులలో ఇద్దరిని దేశంనుంచి వెళ్ళిపోవలసిందిగా ఆదేశించడం జరిగిందనీ, ఆ ఇద్దరు దేశం విడిచి వెళ్ళి పోయారని దేశీయవ్యవహారాల మంత్రిత్వశాఖలో మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ లోక్‌సభలో యీనాడు శ్రీ డి. సి. శర్మఅడిగిన ప్రశ్నకు లిఖితంగా జవాబిస్తూ తెలియజేశారు.

బిజెర్టాలో తిరిగి ఫ్రెంచి దళాల కాల్పులు

ట్యూనిస్, సెప్టెంబరు 5

బిజెర్టాలో ఫ్రెంచి గాలి గుమ్మటం దళాలు నేడు నగరం క్షుభపరుస్తున్న ముస్లిమ్ వర్కర్లపై కాల్పులు జరపగా ఇద్దరు చనిపోయారనీ ట్యునీషియా వార్తాసంస్థ ప్రకటించింది.

బిజెర్టాలోని అరబ్ పేటలో ఉద్రిక్త స్థితి ఉన్నట్లు ప్యారిస్ నుండి కూడా ధ్రువీకరణ అందింది. కొన్ని సంఘటనలు జరిగాయట.

ఫ్రెంచి పారాచ్యూట్ దళాల కాల్పుల్లో నేడుమరో 20 మందిగాయపడ్డారు కూడా.

పాకిస్థాన్‌లోని అఫ్గాన్ దౌత్య కార్యాలయాలు

పాక్ ప్రభుత్వ ఉత్తర్వును అనుసరించి మూసివేత

కరాచి, సెప్టెంబరు 5

పాకిస్థాన్ ప్రభుత్వ ఉత్తర్వును పురస్కరించుకొని పెషావర్‌లోని అఫ్గాన్ కాన్సులేట్ నిన్న మూసివేయబడింది.

ఈ కాన్సులేట్ ఉద్యోగులు నేడు కాబుల్‌కు బయలుదేరుతున్నారు. పాకిస్థాన్‌లోగల అఫ్గానిస్థాన్ యొక్క ఐదు కాన్సులేట్‌లు వాణిజ్య కార్యాలయాలమూసివేయవలసిందిగా పాక్ ప్రభుత్వం కోరింది. పరచినార్‌లోని అఫ్గాన్ వాణిజ్యకార్యాలయం గూడా మూసివేయబడింది. క్వెట్టా జామన్‌లలోని అఫ్గాన్ కాన్సులేట్లుగూడా మూసివేయబడి ఉండవచ్చును.

...—

ఈ నెల 14 న హిందీ దినోత్సవమును జరుపవలసిందని ఆంధ్రప్రదేశ్ హిందీ విద్యార్థి సంఘం ప్రజలకొక విజ్ఞప్తి చేసింది.

వరంగల్ ఇంజినీరింగ్ కాలేజి నిర్మాణం డిసెంబరుకు పూర్తి

సాలార్‌జంగ్ మ్యూజియం కొత్త భవనాలకై ఇప్పటికి దాదాపు 3 లక్షల ఖర్చు

న్యూఢిల్లీ, సెప్టెం 5

వరంగల్‌లో ప్రాంతీయ ఇంజినీరింగు కళాశాల భవనాల తొలిదశ నిర్మాణం కొనసాగుతున్నదనీ, రెండు హాస్టలు బ్లాకులు, వర్కు షాపులూ, ఇంజినీరింగు ప్రయోగశాలలూ, సిబ్బందికి నివాస గృహాలూ, అందులో చేరివున్నాయనీ, 1961నవంబరు-డిసెంబరు నాటికి పూర్తికావచ్చుననీ కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ నిన్న లోకసభలో శ్రీ మధుసూదనరావు ప్రశ్నకు ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానములో తెలియజేశారు.

హైదరాబాదులో సాలార్‌జంగ్ మ్యూజియమ్‌కు కొత్త భవనం నిర్మాణము సందర్భంలో స్థలసేకరణకూ ప్రాథమిక ఖర్చులకూ 1961 జూలై ఆఖరువరకూ రు. 2,78,257 లు ఖర్చు అయినదనీ, శ్రీ టి. వి. విఠల్‌రావు ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ కబీర్ పై విధంగా తెలిపారు.

నమూనా వాచకాల తయారీ

నమూనా వాచక పుస్తకాలు తయారుచేసే పథకాన్నిగురించి కేంద్ర విద్యామంత్రిత్వశాఖ పరిశీలన జరుపుతోందనీ, స్వాతంత్ర్యానంతర విజయాలనూ, వివిధ రంగాలలో దేశం సాధించిన ప్రగతినీ వివరించే పాఠాలను వాటిలో చేర్చేవిషయం కూడా పరిశీలించబడుతుందనీ కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి ఇవాళ లోకసభలో శ్రీ ఎస్. ఆర్. ఆర్యుగం అడిగిన ప్రశ్నకు సమాధానం తెలియజేశారు.

తృతీయ ప్రణాళికా కాలంలో హిందీ అభివృద్ధి కృషి

హిందీ భాషాభివృద్ధికి తృతీయ ప్రణాళికా కాలములో వివిధపథకాల నిర్వహణకు రు. 240 లక్షలు కేటాయించబడ్డాయి వివిధ భాషలలోని ప్రామాణిక గ్రంథాలను హిందీలోకి అనువదించడం, నిఘంటువులు భాషా విజ్ఞాన సర్వస్వాలనుతయారుచేయడం, ఒకే ఒక పదజాలాన్ని వాడుకలోకి తేవడం, బహుళ ప్రచారంలో వున్న గ్రంథాలను చవుక ప్రతులు ప్రచురించడం, హిందీయేతర ప్రాంతాలలో హిందీభాషాభివృద్ధి కృషి మొదలైన పథకాలు అందులో చేరివున్నాయి. వైజ్ఞానిక, సాంకేతిక పదాలానికి సంబంధించిన స్థాయీ సంఘం నియామకం, హిందీ సంస్థలకు గ్రాంట్లు, హిందీ అధ్యాపకుల జీతాల సర్దుబాటు, శిక్షణ పథకాలు మరికొన్ని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి ఇవాళ లోకసభలో శ్రీ కె.వి. మాలవీయ ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో పైసమాచారాన్ని తెలియజేశారు.

...—

భట్టాచార్య పక్షాన భారత న్యాయవాది

వాదించుటకు పాకిస్తాన్ అంగీకారం

ధాకా, సెప్టెంబర్ 5

గూఢచారిగావ్యవహరించాడనే అభియోగంపై పాకిస్తాన్ సైనిక న్యాయస్థానంచే విచారింపబడుచున్న భారత సైనికాధికారి కర్నల్ భట్టాచార్య పక్షాన వాదించుటను పాకిస్తాన్ ప్రభుత్వం ఒక భారతీయ న్యాయవాదికి అనుమతి నిచ్చింది.

ఆగస్టు 31న ప్రారంభమైన భట్టాచార్య విచారణ ఆరోజు 8 గంటల బహిరంగ విచారణ జరిగిన తర్వాత రహస్యంగా జరుపుటకు మొదలు పెట్టారు. విచారణనంతటినీరహస్యంగా జరుపాలని, ఒక భారత న్యాయవాది సహాయం పొందుటకు వీలుగా కేసును వాయిదా వేయాలని ప్రతివాది చేసిన అభ్యర్థన అంతకు క్రితం తోసివేయబడింది.

భట్టాచార్య పక్షాన వాదించుటకు భారతీయ న్యాయవాది ఢాకాకు వెళ్ళు విషయంలో పాకిస్తాన్ నిర్ణయం గత ఆదివారం భారతీయ హైకమీషనర్‌కు అందజేయబడింది. తూర్పుపాకిస్తాన్ ప్రధాన కార్యదర్శికి అంపిన లేఖకు సమాధానముగా యీ అనుమతి యివ్వబడింది. భారత న్యాయవాదికి వైసా, తదితర సౌకర్యాలు కల్పించాల్సిందిగా కలకత్తాలోని డిప్యూటీ హైకమిష్నర్‌కు ఆదేశాలు కూడ అంపబడినాయని పాకిస్తాన్ అధికార వర్గాల ద్వారా తెలిసింది. భారత న్యాయవాది యిక సైనిక న్యాయస్థాన అనుమతి పొందాల్సియుంది. స్థానిక న్యాయవాది ఒకరు, మరొక పాకిస్తాన్ సైనిక న్యాయవాది యిపుడు భట్టాచార్యపక్షాన వాదిస్తున్నారు.

ముఖ్యమంత్రి శ్రీసంజీవయ్య జోహార్లు

జాతీయ సమగ్రతా సమైక్యతల పోషణకై భారత ప్రధాని కృషి ఉగ్గడింపు

హైదరాబాదు, సెప్టెం 5

అంతర్జాతీయ రంగంలో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించడంలో శాయశక్తులా పాటుపడేందుకై బెల్‌గ్రేడ్, మాస్కోలకు శాంతి దూతగా హాజరై బెర్లిన్ సమస్యపైనా అణ్వస్త్రప్రయోగ నిషేధంపైనా కెన్నడీ కృశ్చేవులను ఒప్పించడానికి రాయబారం నెరపనున్న భారత ప్రధాని శ్రీనెహ్రూకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీదామోదరం సంజీవయ్య నేడుజోహార్లు సమర్పించారు.

విధ్వంస మార్గంలోకి నడుస్తున్న ప్రపంచాన్ని కాపాడడానికి ఒక రాజీపద్ధతికై కృషిచేస్తున్న తటస్థరాజ్యాల ప్రయత్నాలు సఫలం కావాలని నేడాయన ఆశించారు. కృశ్చేవ్, కెన్నడీల్ని కలవడానికి తటస్థ రాజ్యాల నాయకుల అభ్యర్థనను అందజేయడానికి నెహ్రూ, సోకర్నోలుఎన్నుకోబడినందుకు శ్రీ సంజీవయ్య హర్షం ప్రకటించారు.

అంతర్జాతీయ రంగంలోనే కాక జాతీయ రంగంలో కూడా విధ్వంసశక్తులు విజృంభించడాన్ని ప్రధాని నెహ్రూ నిరసిస్తున్నారనీ అస్సాం, జబల్పూరు సంఘటనలవల్ల ఏర్పడిన వాతావరణ ఫలితంగానే జాతీయ సమగ్రతా సమైక్యతల పరిపోషణాంశాన్ని ముఖ్యమంత్రులు యిటీవల ఢిల్లీలో నెహ్రూ అధ్యక్షతన సమావేశమై చర్చించడం జరిగిందనీ శ్రీ సంజీవయ్య అన్నారు. ఈ జాతీయ సమైక్యతపై సెప్టెంబరు 28న ప్రముఖ మేధావులు, జిజ్ఞాసువులు, నాయకులు నెహ్రూ ఆహ్వానముపై సమావేశం కానున్నారనీ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా హాజరవుతారనీ శ్రీ సంజీవయ్య తెలిపారు.

ఉస్మానియా యూనివర్సిటి సైన్స్‌కళాశాల విద్యార్థి సమితికి యీ సాయంత్రం ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రారంభోత్సవం కావించారు. ఉస్మానియా సైన్స్ శాఖ సమర్థవంతంగా పనిచేస్తున్నందుకు హర్షం వెల్లడించి పదేళ్ళలో 60 నుండి డాక్టరేట్ పట్టాలు పుచ్చుకొని 800 పేపర్లు ప్రచురించడం సైన్స్ శాఖ కృషికి నిదర్శనమన్నారు. సైన్స్ కాలేజీలో వందమంది లెక్చరర్లు, ప్రొఫెసర్లు వెయ్యిమంది విద్యార్థులూ ఉన్నారు.

భారత స్వాతంత్ర్య పరిరక్షణలో విద్యార్థుల పాత్ర గురుతరమైనదనీ యీనాటి విద్యార్థులకున్నన్ని అవకాశాలు పూర్వం వారికి లేవనీ సాంకేతిక ఉన్నత విద్యను కూడా ఆర్జించి భవిష్యద్భారతదేశ నిర్వహణ భారాన్ని నేటి విద్యార్థులే తమ భుజస్కంధాలపై మోయాల్సి ఉంటుందనీ శ్రీసంజీవయ్య అన్నారు. ఇతరదేశాలతో పోల్చితే భారతదేశంలో విద్యార్థులు క్రమశిక్షణ పరులేననీ దానికి తోడు వారు తమ కార్యతత్పరతల్ని హుందాగా నిర్వహిస్తారని ఆశిస్తున్నాననీ శ్రీసంజీవయ్య తెలిపారు.

సైన్స్‌కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. వి. సుబ్బారావు స్వాగతమిచ్చారు.

హైదరాబాద్‌లో భూ భౌతిక సంస్థ

కేంద్రరక్షణశాఖ హైదరాబాద్‌లో ఒక భూ భౌతిక సంస్థను స్థాపించదలిచిందని నేడు ముఖ్యమంత్రి యీనందర్భంగా వెల్లడించారు. రక్షణశాఖ స్థాపించదలిచినమరికొన్ని సాంకేతికసంస్థలు కూడా ఉన్నాయనీవాటిద్వారా విద్యార్థుల సాంకేతిక విద్యా శిక్షణ సౌకర్యాలు పెంపొందుతాయనీ ఆయన ప్రస్తావించారు.

న్యూయార్కులో మళ్ళీ తటస్థ రాజ్యాల నాయకుల చర్చలు

అగ్రరాజ్యాలకు తమ అభ్యర్థన ఫలితాలపై సమితి సమావేశ సందర్భంగా సమీక్ష

బెల్‌గ్రేడ్, సెప్టెంబర్ 5

బెల్‌గ్రేడ్ సమావేశానికి హాజరవుతున్న 25 తటస్థ దేశాల నాయకులూ యీనెల 19 న న్యూయార్క్‌లో ప్రారంభమయ్యే ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సందర్భంగా తిరిగి సమావేశము కాగలరని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది. ప్రెసిడెంట్ కెన్నడీ కూడా స్వయంగా సమితి సమావేశానికి హాజరుకాగల సూచనలు కూడా ఉన్నాయట.

ప్రపంచ తీవ్రతను, ఉద్రిక్తతను సడలించేందుకు ప్రయత్నించాల్సిందిగా కెన్నడీ, కృశ్చేవులకు బెల్‌గ్రేడు సమావేశము విజ్ఞప్తి చేస్తూ సుకర్నో, మోడిబోకీటాల ద్వారా వాషింగ్‌టన్‌కు, నెహ్రూ, సుప్రుమాలద్వారా మాస్కోకు అందజేయదలిచిన విజ్ఞప్తుల అనంతర విశేషాలను, పరిస్థితులను తటస్థ రాజ్యాల నాయకులు సమితి సమావేశానికి హాజరయినప్పుడు చర్చించుకోగలరని అంటున్నారు. తటస్థ రాజ్యాల నాయకుల ద్వితీయ సమావేశము ఎక్కడ ఎప్పుడు జరిగేదీ కూడా ఆ సమయములో తేల్పబడుతుందట. క్యూబా అధ్యక్షుడు ఆస్వాలో డార్టికాస్ యీసారి సమావేశము హవానాలో జరుపవలసిందిగా ఆహ్వానించినట్లు కూడ తెలుస్తున్నది.

(తొలివార్త 2 వ పేజీలో-సం:)

అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వానికి పరిగణన

బెన్ యూసఫ్ బెన్‌ఖెద్దా ప్రధానిగా ఏర్పడిన అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వాన్ని తాము పూర్తిగా పరిగణిస్తున్నామని నేడు తటస్థ రాజ్యాల సమావేశంలో యుగోస్లావియా, ఘానా, కాంబోడియాల అధిపతులు ప్రకటించారు. మాలీ అధ్యక్షుడు మోడిబోకీటా అన్ని రాజ్యాలూ తమ పరిగణనను తెలుపాల్సిందిగా కోరాడు. త్వరలోనే తమ ప్రభుత్వం అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వాన్ని గుర్తించగలదని కాంగో ప్రధాని సిరిల్ అదౌలా తెలిపాడు. అఫ్‌గనిస్థాన్ తన గుర్తింపును శుక్రవారం నాడే ప్రకటించి ఉంది.

ఉభయ రాయబారులకు అభ్యర్థన పత్రం అందింపు

అంతర్జాతీయ క్లిష్ట పరిస్థితులను దూరంచేసేందుకై త్వరలో ప్రెసిడెంటు కెన్నడీ, ప్రధాని కృశ్చేవ్ సమావేశం కావాలని బెల్గ్రేడ్‌లోని అమెరికా, రష్యా రాయబారులకు 25తటస్థదేశాల శిఖరాగ్ర సమావేశము నేడిచట అభ్యర్థన నందజేస్తుందని సమావేశ వర్గాలద్వారా తెలిసింది.

ఉత్తరాల రూపములో నుండు యీ అభ్యర్థన అమెరికా ప్రెసిడెంటుకు రష్యా ప్రధానికి అందజేయబడుతుంది. ఉత్తరాలందజేయుటతోడనే వాషింగ్‌టన్‌కు, మాస్కోకు ప్రత్యేక ప్రతినిధి వర్గాలు కూడ సమావేశ అధ్యక్షావ్యాన అంపబడుతాయట. మాస్కో ప్రతినిధి వర్గములో ప్రధాని శ్రీ నెహ్రూ, ఘానా ప్రెసిడెంట్ డా॥ న్క్రుమా వుంటారు. వాషింగ్‌టన్‌కు వెళ్ళు ప్రతినిధి వర్గము మాలీ, ఇండోనీషియా ప్రెసిడెంట్లతో కూడియుంటుంది. రష్యా ప్రధానితో చర్చల జరుపు నిమిత్తము అధికారిత్యా యేర్పాటయిన కార్యక్రమ ప్రకారము ప్రధాని శ్రీ నెహ్రూ రేపు మాస్కో వెళ్లుతారు. సుకర్నో కూడా ఎల్లుండి లోగా బయలుదేరగలరట. తనది ప్రత్యేక దౌత్యంకాదనీ తనవిమానంలో సుక్రుమా రాడనీ శ్రీ నెహ్రూనేడు విలేకరులతో అన్నారు.

ఇరువురు అగ్రనాయకుల కందజేయు అభ్యర్థన సంక్షిప్తముగా వుంటుందట. గతరాత్రి 24 రాజ్యాల శిఖరాగ్ర సమావేశము దాని నంగీకరించింది.

తారాసింగ్ ధోరణికి కమ్యూనిస్టుపార్టీ వైముఖ్యం

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ కార్యదర్శి జడ్. ఏ. అహ్మద్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, సెప్టెం 5

పంజాబీసూబా సమస్యను పరాయి మధ్యవర్తికి వదలాలన్న మాస్టర్ తారాసింగ్ ప్రతిపాదనను భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ కార్యదర్శుల్లో ఒకరయిన డా॥ జడ్. ఏ. అహ్మద్ నిరసించారు. ఇటీవలి తారాసింగ్ ప్రకటనలను గమనిస్తే ఆయన కోరేది కేవలము శిక్కుస్తాన్ మాత్రమేననీ భాషా ప్రాతిపదికపై ప్రజాస్వామ్య సూత్రానుగుణమైన రాష్ట్రాల పునర్నిర్మాణ ధోరణి కనిపించడము లేదనీ అహ్మద్ తన ప్రకటనలో విమర్శించారు. తారాసింగ్ విధానము పూర్తిగా మత ప్రాతిపదికపై ఉన్నదనీ పంజాబీ ప్రజల మూల ఐక్యతను ధ్వంసము చేసేదిగా ఉందనీ కూడా ఆయన వ్యాఖ్యానించారు

బ్రిటన్ ద్వారా ఐక్యరాజ్య సమితికి పంజాబీసూబా సమస్య నివేదింపబడాలన్న తారాసింగ్ ప్రతిపాదనను జడ్. ఏ. అహ్మద్ పూర్తిగా ఖండిస్తూ కేవలము ఆంతరంగిక సమస్యను పరాయి జోక్యానికి వదలడమే ఇది అన్నారు. పైగా సర్ ఎవాన్ జెన్‌కిన్స్‌నే మధ్యవర్తిగా తారాసింగ్ సూచించడాన్ని అహ్మద్ తీవ్రముగా నిరసిస్తూ జెన్‌కిన్స్ గవర్నరుగా ఉన్నప్పుడే దేశ విభజన రోజుల్లో పంజాబులో మారణహోమం జరిగిందన్నారు.

పంజాబీసూబా సమస్యపై కమ్యూనిస్టు పార్టీ అభిప్రాయాన్ని విశదపరుస్తూ జడ్. ఏ. అహ్మద్ భాషా రాష్ట్రాల నిర్మాణ సిద్ధాంతానికి కమ్యూనిస్టు పార్టీ అనుకూలమైనప్పటికి మితవాద వర్గాలు ప్రాధాన్యము వహించే భాషా రాష్ట్రాన్ని ఎన్నడూ కమ్యూనిస్టు పార్టీ కోరదన్నాడు. కమ్యూనిస్టుల భాషా రాష్ట్రవాదము తారాసింగ్ కోరుతున్న భాషా రాష్ట్రము వంటి వాటిని బలపరచేదికాదని జడ్. ఏ. అహ్మద్ స్పష్టపరిచాడు.

పంజాబ్ ముఖ్యమంత్రి ఆరోపణల ఖండన

పంజాబీ సూబా ఆందోళనలో చేరివచ్చే జనరల్ ఎన్నికల దృష్ట్యా శాంతి భద్రతల్ని భంగపరచడానికి కమ్యూనిస్టులు ప్రయత్నిస్తున్నారంటూ పంజాబ్ ముఖ్యమంత్రి ప్రతాపసింగ్ కైరాన్ కావించిన ఒక విమర్శను నేడు కమ్యూనిస్టు పార్టీ జాతీయ కౌన్సిల్ ఖండించింది. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలను, ఇతర నాయకుల్ని విచక్షణ లేకుండా పంజాబులో అరెస్టు చేస్తున్నందుకు నిరసన కూడా తెలుపబడింది. ఈ ప్రమాద వాతావరణము తొలగించేందుకు కేంద్ర సౌహార్దము అర్థించబడింది కూడా.

రష్యాచే మరొక అణ్వస్త్ర ప్రయోగం

వాషింగ్‌టన్, సెప్టెం 5

నిన్న ఉదయము మధ్య ఆసియాలో రష్యా మరో అణ్వస్త్రాన్ని ప్రయోగించిందని అణుశక్తి కమిషన్ ప్రకటించింది.

గత శుక్రవారము సిమిపలాటిన్‌స్క్‌లో అణ్వస్త్రాన్ని ప్రయోగాన్ని రష్యా పునః ప్రారంభించింది. ఆ ప్రాంతములోనే యీ ప్రయోగం కూడా జరిగిందని కమిషన్ అధ్యక్షులు డా॥ గ్లెన్న్ టి. సీబార్గు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రష్యా జరిపిన యీ ప్రయోగంపై బెల్‌గ్రేడ్‌లో ఒక రష్యా ప్రతినిధి మాట్లాడుచు ప్రపంచములో మారుచున్న పరిస్థితుల దృష్ట్యా శక్తి విధానానికి శక్తి విధానముతోనే జవాబివ్వబడుతున్నదని, ఎవరేమి అన్నా రష్యా లెక్కచేయదని అన్నాడు.

రష్యా చేసిన రెండవ అణ్వస్త్ర ప్రయోగము మానవాళిని రక్షించేందుకై ప్రయోగాలనాపాలని కృశ్చేవ్‌కు చేసిన విజ్ఞప్తిని ఆయన తోసిపేశాడని భావించుటకు యిచట అధికారులంగీకరించ లేదు. విజ్ఞప్తిపై నిర్ణయము చేయుటకు రష్యా కొంత సమయాన్ని తీసుకోవచ్చు. రెండవ ప్రయోగము జరుగుతుందని అమెరికా భావించింది. కనుక అందుకు విస్మయపడుట జరుగలేదు. రష్యా యీ విధముగా ఒక రాజకీయ యెత్తు వేయుటకు ఆరంభించింది. అయినా అమెరికా మాత్రము ప్రయోగాలను పునః ప్రారంభించదని అధికారులు వెల్లడించారు.

సరియైన కుట్టుకు

ఉషా

కుట్టు మిషన్ అసమానమైనది.

తయారు చేయువారు:-

జై ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్ కలకత్తా

ఇండియాలో సోల్ అమ్మకపు ఏజంట్లు:-

మెసర్స్: ఏజంట్స్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్ ప్రైవేట్ లిమిటెడ్

-: డిస్ట్రిబ్యూటర్స్ :-

నథూలాల్ జి

గన్‌ఫౌండ్రి, హైదరాబాద్ ఫోన్: 5118	రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ ఫోన్: 72415.	మహాత్మాగాంధి రోడ్, సికింద్రాబాద్.	నిజాంషాహి రోడ్, హైదరాబాద్.

[A. A.]

గూఢచారుల నంపుటకు స్వస్తిచెప్పాలి

అమెరికాకు రష్యా హెచ్చరిక

మాస్కో, సెప్టెంబర్ 5

ఒక అమెరికా పౌరుని అరెస్టుచేసి అతనిపై గూఢచారిగా వ్యవహరించాడని నేరారోపణ చేయబడిందని నిన్న మాస్కో రేడియో ప్రకటించింది. సైన్యానికి చెందిన ఒక వస్తువు ఫొటో తీయుచుండగా జూలై 27న రష్యా భద్రతా సైనికులు అతనినిఅరెస్టుచేశారట పశ్చిమ బెర్లిన్‌నుండి వచ్చిన యీ అమెరికా పౌరుడు ఉక్రేనియన్‌లో పర్యటిస్తున్నాడట. అరెస్టు చేసినపుడు ఆయన బెల్టులో కొన్ని ఫిల్ములు, రహస్య విషయాల ఎంట్రీలు లభించాయట. ఉక్రేనియన్ శిక్షాస్మృతి క్రింద ఆయన విచారింప బడతాడని మాస్కో రేడియో ప్రకటించింది.

మ్యాక్ కిన్నన్ అను యీ అమెరికా పౌరుడు పశ్చిమ బెర్లిన్ విశ్వవిద్యాలయ విద్యార్థిఅని, రష్యాకు ప్రత్యేకంగా గూఢచారిగా అంపబడినాడని, గూఢచారిగా వ్యవహరిస్తూ రష్యా చట్టాన్ని ఉల్లంఘించినట్లు ఆయన అంగీకరించాడని రేడియో తెలియ జేసింది.

అమెరికా రహస్యాల సేకరణ నిమిత్తము రష్యాకు గూఢచారుల నంపుచున్నదని సోవియట్ యూనియన్ నిన్న తీవ్ర ఆక్షేపణను తెలియబరచింది. అమెరికా తన యీ ప్రవర్తనకు వెంటనే స్వస్తిచెప్పాలని కూడ హెచ్చరించబడింది.

మాక్‌కిన్నన్ అను నాతనిని అమెరికా గూఢచారిగా గుర్తించినట్లు తమకింతవరకు ఎట్టి సమాచారమూ అందలేదని గతరాత్రి అమెరికా విదేశీయాంగశాఖ ప్రకటించింది ఒక సంవత్సరం క్రితం ఒక అమెరికా వ్యక్తిని అరెస్టుచేసి గూఢచారిగా వ్యవహరిస్తున్నాడని రష్యా దేశం నుండి బహిష్కరించింది. మాక్ కిన్నన్ కూడ అమెరికా గూఢచారి అని రష్యా నిందమోపుటకు యత్నించిన అట్టిందను తృణీకరించుట జరుగగలదని విదేశీయాంగ శాఖ వెల్లడించింది.

ఇండియా విదేశాంగ విధానం

సమాచార మంత్రిత్వశాఖచే నూతన ప్రచురణ

న్యూఢిల్లీ, సెప్టెం 5

ఇండియా విదేశాంగ విధానానికి సంబంధించిన ప్రధాన అంశాలన్నింటినీ ఒకచోట పొందువరకి సమగ్ర రూపములో ప్రజలకు అందించేనిమిత్తమయి రేడియో సమాచార మంత్రిత్వశాఖకు చెందిన పత్రికా రచనల విభాగంవారు "ఇండియా విదేశాంగ విధానం" అన్న పేరుతో ఒక క్రొత్త పుస్తకం ప్రచురించారు.

భారత ప్రధాని పార్లమెంటులో ఇచ్చిన ఉపన్యాసాలు, చేసిన వివరణలు పత్రికా ప్రతినిధుల సమావేశాలలో ఇచ్చిన సమాధానాలు, ఇతర త్రాలు భారతదేశంలోనూ, విదేశాలలోనూ చేసిన ఉపన్యాసాల తాలూకు అధికార పూర్వకమయిన రికార్డులనుండి ఎన్నిక చేసి ఒకసంకలనముగా యీక్రొత్తపుస్తకం వెలువరించారు. 1946 సెప్టెంబరులో మధ్యంతరిక ప్రభుత్వం ఏర్పడిన పృటినుండి 1961 ఏప్రిల్ వరకు అంటే 15 సంవత్సరాల విధానాలను తరచి యీపుస్తకం తయారు చేశారు. ఉపన్యాసాలలో ఎక్కువ భాగం ఆయా సమయాలలో అప్పటికప్పుడుఇచ్చినవి. కొన్ని హిందీమాతృకల అనువాదాలు కూడా చేర్చడం జరిగింది.

అధ్యక్షులు తాలూకా పంచాయితిసమితి

పాదునగరం.

శ్రీ రాం దేవ్ రెడ్డి ఇట్లు వ్రాయుచున్నారు. డాక్టర్ లుఖ్మాన్ సాహెబ్ 1956 ఏప్రిల్ 15 వ తేది పాదునగర్ పర్యటనకై వచ్చియుండిరి. సుమారు 15 దినములుఉండి సుమారు 200 మంది కంటిజబ్బుగలవారిని పరీక్షించిరి. చాల మందికి కంటి అద్దములు చేసిఇచ్చిరి, వీరి పనివల్ల ఎల్లరు తృప్తిపడినట్లు చూచినాను నేను స్వంతంగా నేత్ర పరీక్ష చేయించితిని. వారు తన పోరాం నుండి నా కనువగు కంటిజోడు తెప్పించిఇచ్చిరి. దానిని నేనువ్వాడుచున్నాను. చాల మంచిగా పని చేయుచున్నవి. వీరిపరీక్షవల్ల చాల మంది లాభపడినారు. నేత్రపరీక్ష చేయుటకై వీరివద్దగల ఆధునాతన యంత్రములవల్ల వీరి శ్రద్ధాసక్తులు ఎట్టివో గమనింపతగినవి. వీరు తమ విద్యలో మంచి ప్రవీణులు. అవసరముగలవారు వీరి అనుభవము నుండిలాభపడుదురనిఆశిస్తున్నాను.

(సం॥)

మీరును నేత్ర పరీక్ష చేయించుకొని కంటిజోడు పొందుటకు రాష్ట్రపు అనుభవముగల ప్రఖ్యాత నేత్రపరీక్షా నిపుణుల సలహాపొంది లాభపడండి. (సంస్థ)

ప్లవ సం॥ శ్రావణ బ॥ ద్వాదశి రా. 12-36 పుష్యమి తె. 4-49 ఉ. వ 10-46 మొ: 12-34 వరకు (శాలివాహన శకము: 15-8-1883) 3-9-1961 బుధవారము

"ఆర్యులుఁ బ్రవృత్తి లక్షణ కార్యంబుల చేతఁ జేసి గ్రాహ్యము నగు తద్ధుర్యత్వమందు విడువ రనార్యములగు మదన మద భయ క్రోధాదుల్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

6 సెప్టెంబర్ 1961 బుధ వారము

ప్రపంచ శాంతి పరిపోషణ

-అభిప్రాయం-

ప్రపంచశాంతి పరిపోషణ అతి క్లిష్టమైన సమస్యగా తయారైంది. నేడు బెర్లిన్ పై అందరిదృష్టి కేంద్రీకృతమైఉన్నది. ఈ సమస్యను ఊతగా తీసుకొని అగ్రరాజ్యాలు రెండూ అంతర్జాతీయ శాంతికి భంగాన్ని ఆపాదించేవిగా ఉన్నాయి. పశ్చిమ రాజ్యాల పేరుచెప్పి రష్యా, రష్యా పేరు చెప్పి పశ్చిమ రాజ్యాలు, ప్రపంచ శాంతిని హరించివేస్తూ ఉద్రిక్తతలపెంచుతూ ఉండటం శాంతి కాముకులకు, ప్రపంచ ప్రజానీకానికి ఆందోళన కారణమవుతున్నది.

వాతావరణంలో అణ్వస్త్రాల పాటవపరీక్షలనుపునఃప్రారంభించడానికి తాను నిర్ణయించుకోడానికి కారణం పాశ్చాత్య రాజ్యాల యుద్ధ ప్రయత్నాలేనని రష్యా ఆరోపిస్తూ ఉంటే రష్యాకు తాము వారంరోజులగడువిచ్చామనీ ఈలోగా అది తన నిర్ణయాన్ని మార్చుకొనకపోతే తాముగూడా అణ్వస్త్ర ప్రయోగ పరీక్షల ప్రారంభించవలసి రాగలదని పాశ్చాత్య రాజ్యాలు సూచిస్తున్నాయి.

నేడు ప్రపంచశాంతిని కోరిందెవరు? అగ్రరాజ్యాలు రెండూ తాము శాంతిని కాంక్షిస్తున్నామనే ప్రచారం చేస్తున్నాయి. ఒకవైపు శాంతిప్రచారం రెండోవైపు ఆయుధశక్తిని పెంపొందించుకొనడం అగ్రరాజ్యాలు మొదటినుండీ చేస్తున్న పనే. వీని కపట నాటకాన్ని చూచి ఎవరూ మోసపోలేరు కూడా. ప్రపంచ చరిత్రయొక్కపూర్వపుపుటల ఒకమారు విప్పి చూస్తే ఈ విషయం ద్యోతకం కాకమానదు.

అణ్వాయుధాల విధ్వంసక శక్తిపై ఒక్కరూ ఎరుగనిదికాదు. వీని ప్రయోగంవల్ల బయలుదేరే అణుధూళి, అణు ధార్మికశక్తి వాతావరణాన్ని కలుషితం చేసి మానవ ఆరోగ్యానికి, మనుగడకు ముప్పును తెస్తున్నవి. ఐనా కొరవితో తలగోక్కుంటున్న విధంగా అణ్వాయుధ పరీక్షల ఎవరూ ఆపబూనడం లేదు.

బెర్లిగేడ్‌లో సమావేశమైన తటస్థ రాజ్యాల నాయకులు అంతర్జాతీయ ఉద్రిక్తతలకు అలుముకుంటున్న మూడవ ప్రపంచ యుద్ధమేఘాలనుండి విశ్వమానవాళిని ఎలా సంరక్షించడమా? అన్నే అంశంపై సుదీర్ఘ చర్చల జరిపారు, తీర్మానాలు చేశారు. రెండు కూటముల నాయకులగు కెన్నడీ, క్రుశ్చేవ్‌లకు శాంతి విజ్ఞప్తులందించనున్నారు. అంతమాత్రాన కలే ప్రయోజనం ఏమిటా? అనే దే నేటి ప్రశ్న. తటస్థ రాజ్యాల నాయకుల విజ్ఞప్తిని వీరు ఎంతవరకు పాటిస్తారో చూడవలసి ఉన్నది.

అగ్రరాజ్యాల ఆటకట్టించి ప్రపంచశాంతిని పరిపోషించడమనేది పిల్లిమెళ్ళో గంటకట్టడం లాంటిది. ఈ పనిని తటస్థ రాజ్యాలు ఎంతవరకు చేయగలవా అనేది సందేహాస్పదం. అగ్ర రాజ్యాలు కోరేది ప్రపంచ శాంతి, విశ్వమానవ కల్యాణమే ఐనా వాని పద్ధతులు, సాధన మార్గాలు వేరు. అవి శాంతి సామరస్యాలను తమ నాయకత్వంలో తమకు నచ్చిన మార్గంలో సాధింపజూస్తున్నాయి. కాంగో కానివ్వండి బెర్లిన్ కానివ్వండి లేక బెర్లినే కానివ్వండి ఏ సమస్యనైనా అంతర్జాతీయ సమస్యగా చేసి ప్రపంచ యుద్ధాన్ని తెచ్చిపెట్టగల శక్తి వానికున్నది.

ప్రస్తుత పరిస్థితుల్లో తటస్థ దేశాలు బలీయమైన శక్తిగా ఏర్పడి ప్రపంచ శాంతికాముక ప్రజలను కూడగట్టుకొని రావలెను. ఈ నెల 19 వ తేదీనుండి సమావేశం కాగల సమితి జనరల్ అసెంబ్లీలో క్లిష్టమవుతున్న అంతర్జాతీయ పరిస్థితిని చర్చకు తేవడంలోనే కాక మూడవ ప్రపంచ యుద్ధ పరిస్థితులు ఏర్పడకుండా అడ్డుకొనడంలో నూ తటస్థరాజ్యాలు ప్రధాన భూమికను నిర్వహించవలెను.

సుప్రసిద్ధ ఖగోళ పదార్థ విజ్ఞానశాస్త్రవేత్త

భారత దేశానికి డాక్టర్ చంద్రశేఖర్ రాక

న్యూఢిల్లీ, సెప్టెం 5

ప్రపంచంలో ప్రముఖ ఖగోళ పదార్థ విజ్ఞానశాస్త్రవేత్త, చికాగో విశ్వవిద్యాలయంలోని యార్కెస్ నక్షత్ర పరిశీలనా కేంద్రంలో ఖగోళ పదార్థ విజ్ఞానశాస్త్ర శాఖ ప్రొఫెసర్ డా॥ ఎస్. చంద్రశేఖర్, వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనా సమితి, అహమ్మదాబాద్‌లోని పదార్థ విజ్ఞానశాస్త్ర పరిశోధనప్రయోగశాల అధికారుల ఆహ్వానాన్ని పురస్కరించుకుని నేడు బొంబాయికి వస్తున్నారు. ఈయన భారతదేశంలో నాలుగు నెలలపాటు ఉంటారు.

బొంబాయి, అహమ్మదాబాద్, కలకత్తా, హైదరాబాద్, మద్రాసు, బెంగుళూరు, ఢిల్లీ నగరాలలో శాస్త్రజ్ఞుల సమావేశాలలో ఆయన ఉపన్యాసాలు ఇస్తారు. అంతేకాక ఆయన కొన్ని జాతీయ పరిశోధనాలయాలను కూడా సందర్శిస్తారు.

డాక్టరు చంద్రశేఖర్ అహమ్మదాబాద్ నుండి అక్టోబరు 16 వ తేదీన ఢిల్లీ చేరతారని తెలుస్తున్నది. ఆయన ఉపరాష్ట్రపతిని, ప్రధాన మంత్రిని, శాస్త్ర పరిశోధన, సాంస్కృతిక, వ్యవహారాలశాఖ మంత్రిని, శాస్త్రపరిశోధన సాంస్కృతిక వ్యవహారాలశాఖ, వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనా సమితులకు చెందిన ఉన్నతాధికారులను కలుసుకుంటారు.

సెప్టెంబర్ 19 నుండి జనరల్ అసెంబ్లీ సమావేశం

ప్రపంచ ఉద్రిక్తతపయి చర్చ జరుగవచ్చు

న్యూయార్కు, సెప్టెం 5

ఈనెల 19 వ తేదీన ప్రారంభం కానున్న జనరల్ అసెంబ్లీసమావేశానికి తగు ప్రాముఖ్యము లభించగలదు ఈసమావేశంలో ప్రపంచ ఉద్రిక్త పరిస్థితి చర్చకు వస్తుంది. యు.ఎన్. అధ్యక్షులు కెన్నడి సెప్టెంబర్ 21 వ తేదీన తన శాంతి ప్రణాళికను ప్రవేశపెట్టగలరని ప్రస్తుతం బెల్‌గ్రేడ్‌లో సమావేశమవుతున్న తటస్థ దేశాల నాయకులు గూడ జనరల్ అసెంబ్లీ సమావేశానికి హాజరు కావచ్చని తలచబడుతున్నది. బహుశా ఈ సమావేశానికి సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ గూడా హాజరుకావచ్చును.

వ్యవసాయోత్పత్తుల పెంపుకై క్రొత్త విధానాలు, ప్రక్రియలు

భారత వ్యవసాయ పరిశోధనా మండలి వార్షిక నివేదిక

న్యూఢిల్లీ, సెప్టెం 5

భారత వ్యవసాయ పరిశోధనా మండలి ఆధ్వర్యంక్రింద, ప్రోత్సాహంతోనూ కొనసాగించిన పరిశోధనల ప్రత్యేక ఫలితాలు ఆగస్టు 1960-61 వ సంవత్సరపు వార్షిక నివేదికలో వెల్లడించబడ్డాయి. ఈ ఫలితాలు వ్యవసాయ శాస్త్రం, వ్యవసాయ విధానం పశుపోషణాది రంగాలలో ప్రశంసనీయమైన అభ్యుదయానికి తోడ్పడ్డాయనికూడా ఆ నివేదికలో పేర్కొన్నారు

వ్యవసాయోత్పత్తులను పెంపొందించడానికి తోడ్పడే కొంగ్రొత్త విధానాలను కనుగొనడం, కొత్త పద్ధతులను రూపొందించడం, పశుపోషణ, పాడి పరిశ్రమ, కోళ్ళ పెంపకం విషయంలో విశేష అభివృద్ధిని సాధించడానికి అవిదోహదకార్లుకావడం యీ సంవత్సరంలో చెప్పుకోదగ్గ విషయాలని కూడా ఆ నివేదికలో పేర్కొన్నారు.

తృతీయ పంచవర్ష ప్రణాళిక అమలు సందర్భంగా సక్రమ సంవత్సరంలో యీ విషయమై నిర్దుష్టమైన చర్యలు తీసుకోబడ్డాయనీ, బంగారు దుంపలు మినహాగా దుంప పంటలను గురించి పరిశోధనలు జరపడానికి ఒక కేంద్ర సంస్థను నెలకొల్పడానికి ప్రాథమికచర్యలు తీసుకున్నారనీ ఆ నివేదికలో పేర్కొనబడింది. కాయగూరల పరిశోధనలకు 5 ప్రధాన కేంద్రాలను, 12 ప్రాంతీయ ఉప కేంద్రాలనూ 25 లక్షల రు. ల వ్యయంతో నెలకొల్పడానికిప్రతిపాదనలు రూపొందించారు. కాయగూరల ఉత్పత్తి పథకం రు. 75 లక్షల వ్యయంతో ఒకటి రూపొందించబడింది.

జీడిగింజలు, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి, ప్రాసెసింగు, మార్కెటింగు, ఎగుమతులకు సంబంధించిన విషయాలు చూడడానికి భారత వ్యవసాయ పరిశోధనాసంస్థ ఒకసంఘాన్ని నెలకొల్పడానికి నిర్ణయించింది. అదేకారణంగా ఆ సంస్థ ప్రధాన కార్యాలయంలో వ్యవసాయ ఇంజనీరింగు విభాగాన్ని కూడా నెలకొల్పారు.

ఆర్థిక ఇరవులు

వ్యవసాయి పరిశోధనలకు అవసరమైన ఆర్థికసహాయాన్ని రాష్ట్రాలకూ, ఇతర ఏజెన్సీలకూ లభించేట్లు చేయడానికి ప్రణాళికా రచనా సంఘం సలహాతో ప్రణాళికా వ్యయానికి ప్రాముఖ్యంగల పథకాల వ్యయం రు 1.83 కోట్లు కలుపడానికి నిర్ణయించారు, గోధుమపంటకు తెగుళ్ళ వల్ల కలిగే 5 లేక 10 శాతం నష్టం తొలగించడానికి ఎన్‌పి 710, ఎన్.పి 718 రకాల గోధుమ విత్తనాలను అభివృద్ధి చేయడానికీ, 7000 పౌనుల వాలుగు కొత్త మిశ్రమ మొక్కజొన్న విత్తనాల పంపిణీకి చర్యలు తీసుకున్నారు.

ఉత్పత్తి పెంపుదల

ద్వితీయ ప్రణాళికా కాలంలో 1,65,000 ఎకరాలలో తోటలు వేశారు. ఆ తోటలలో వచ్చే 5, 10 సంవత్సరాలలో 3.3 లక్షల టన్నుల అదనపు రక్షణాహార వస్తువులు ఉత్పత్తి కాగలవు. ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, మైసూరు రాష్ట్రాలలో మూడు క్రొత్తరకం ప్రతి విత్తనాలు విడుదల చేయడంవల్ల రైతులకు ఆదాయము ఎక్కువ కాగలదు. కేరళ, మైసూరు రాష్ట్రాలలో ఉత్పత్తిఅయ్యే 5 లక్షల పౌనుల ఆంధ్రాస్ లంక ప్రతి గింజలు 165000 ఎకరాలకు 58పోతాయి. జనపనార ఉత్పత్తి నూటికి 55నుంచి 60 శాతం వరకూ పెంచడానికి చర్యలు తీసుకున్నారు.

పశువ్యాధుల నిర్మూలన పథకం క్రింద 1960-61లో 181 లక్షల జంతువులకు టీకాల మందు వేశారు. పాల ఉత్పత్తిని అధికం చేయడానికి కృషి జరిగింది భారత దేశంలోని పశువుల గర్భధారణశక్తి తక్కువగా వుండడానికి గల కారణాలు పరిశీలనలో ఉన్నాయి. హిమాలయ పర్వత ప్రాంతంలో చక్కటి ఉన్నిగల మెరి, మెరినో గొఱ్ఱె జాతి ఉత్పత్తి చేయబడింది.

బెంగుళూరులోని జాతీయ పాడి కేంద్రంలో జరిపిన ప్రయోగాల రీత్యా పాలను 1683 గ్రిలు (ఫారన్ హీటు)కు వేడిచేస్తే అందులోని క్రిములు నశిస్తాయనితేలింది. భారత దేశంలోని పాలలో నుంచి మేలు రకం జున్ను తయారు కాగలదని తేలింది.

105 కొత్త పథకాలు

వ్యవసాయం, పశుపోషణ, అనుబంధ విషయాలలో 1960-61 లో భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ మొత్తం 105 పథకాలను మంజూరు చేసినదనీ, వాటి వ్యయం రు. 88.37 లక్షలనీ తేలింది, 99 వర్తమాన పథకాల నిర్వహణకు రు. 51.64 లక్షలు మంజూరు చేశారు. నమూనా ప్రాజెక్టులకు రు.10లక్షలు కేటాయించారు. 1960-61లో 49 పథకాలు పూర్తయినాయి,

---

సంగావి గ్రామంలో 5 గురు కిసాన్ మహిళలు అరెస్టు

తర్వాత బెయిలు మీద విడుదలైనట్లు వార్త

హైదరాబాదు, సెప్టెంబర్ 5

సంగావిగ్రామములో తటస్థించిన భూములతగాదా కారణంగా 5 గురు కిసాన్ మహిళలను ఆసిఫాబాద్ పోలీసు అధికారులు యీనెల 3 న అరెస్టు చేసిన తర్వాత వారిని బెయిలు మీద వదలినట్లు తెలుస్తున్నది. వీరిని విడిపించుటకై కిరమణి సకిర్‌ల్‌కు చెందిన 5 వందల మంది కిసాన్ మహిళలు ఉరేగింపుగా ఆసిఫాబాద్‌కు నిర్బంధితులవెంట వెళ్ళారట.

ఈవిషయాన్ని గురించి శ్రీ బి. గంగారాం ఎం.ఎల్, సి. చేసిన ఒకప్రకటనలో భూముల పట్టాలు మంజూరు చేయవలసిందని సంగావి గ్రామంలోని వెనుకబడ్డ జాతులకు, తెగలకు చెందిన రైతులు ఆందోళన చేస్తున్నారని యీ భూములకు లోగడ స్థానిక అధికారులు గ్రామంలోని ఒక భూస్వామికి అక్రమ పట్టా లివ్వటం జరిగిందని దానిని పురస్కరించుకొని యిప్పుడాయన పేదరైతులను భయపెడుతున్నాడని పేర్కొన్నారు. ఈసందర్భంలో జిల్లా అధికారులు తీసుకొన్నచర్యకు నిరసన తెలుపుతూ యీవిషయంలో ప్రభుత్వం జోక్యం తీసుకొని ఆసిఫాబాద్ తాలూకాలోనివెనుకబడ్డ తరగతుల వారికి న్యాయంచే యకూర్చాలని అభ్యర్థించారు.

4,250 మిలియన్ డాలర్ల విదేశీసహాయబిల్లు

ప్రెసిడెంటు కెన్నడీచే చట్టరూపం పొందిన వైనం

హాన్నిస్‌పోర్టు, సెప్టెంబర్ 5

ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో తన కార్యక్రమాలను నిర్వహించుటకు అవసరమని భావించిన 4,250 మిలియన్ డాలర్ల విదేశీ సహాయబిల్లుకు చట్టరూపమిస్తూ ప్రెసిడెంట్ కెన్నెడీ నిన్న సంతకం చేశారు.

"అభివృద్ధి చెందని దేశాలన్నిటిలో మనశత్రువులు సహాయకార్యక్రమాలను విస్తృతపరచుచున్నారు. వారి సహాయమున కిచ్చగించనివారు మనసహాయానికై ఆశిస్తున్నారు. అందుకు మనం సంసిద్ధం కావాలి" అన్నారు శ్రీ కెన్నడీ.

ప్రెసిడెంట్ ప్రణాళికలకై ఉద్దేశించబడిన అప్రాపియేషన్ బిల్లునకు కాంగ్రేసు వ్యతిరేకత తెలిపింది. నిన్న కెన్నడీ సంతకం చేసినబిల్లునకు కెన్నడీ సంతకం చేయుటకు కాంగ్రెస్ అధికారమిచ్చింది. కాని హౌజ్ అప్రాప్రియేషన్ కమిటీ 900 డాలర్లను తగ్గించాలని యీతవరకే సూచించింది. నేడుఆర్థిక బిల్లుపై ప్రజా ప్రతి నిధుల సభ చర్చను ప్రారంభించింది.

1940వ సంవత్సరపు వ్యవసాయోత్పత్తులనెస్సుచట్టంక్రింద యీ మండలి విధించిన నెస్సు రీత్యానూ, భారత ప్రభుత్వ గ్రాంటుల ద్వారానూ, ఇతర శాస్త్రవచ్చిన గ్రాంట్ల రీత్యానూ వచ్చిన ఆదాయం రు. 78.91,600 లు.

పదవి నుంచి రిటైరయిన శాస్త్రవేత్తల వినియోగం విషయంలో నలుగురు శాస్త్రవేత్తలకు ఆర్థిక సహాయం ఇవ్వబడింది. వారు పని ప్రారంభించారు.

ఆంధ్రప్రదేశ్, కేరళ, మైసూరు, మహారాష్ట్రాలలో జీడిగింజల పరిశోధనా పథకాలు అమలులో ఉన్నాయి. మిరియాలు, దాల్చినచెక్క, లొంగి, పసుపు, మిరపకాయలు, మూలికల అభివృద్ధికి పరిశోధనాపథకాలు నిర్వహించబడుతున్నాయి. తేనెటీగల పెంపకంవిషయంలోతేనెఅధికోత్పత్తికి మేలురకం తేనెటీగల ఉత్పత్తికి కృషి జరుగుతున్నది.

వ్యవసాయ విద్యావిషయంలో వ్యవసాయ కళాశాలల సంఖ్య ద్వితీయ ప్రణాళికా కాలంలో 30 నుంచి 59 వరకు పెరిగింది. కళాశాలలోకి తీసుకునే విద్యార్థుల సంఖ్య 1989 నుంచి 5,600కు పెరిగింది. భారతవ్యవసాయ పరిశోధనా సంస్థలు వ్యవసాయ విద్యలో జాతీయ పోస్టుగ్రాడ్యుయేటు కేంద్రం స్థాపన. పశువైద్య శాస్త్రంలో పోస్టుగ్రాడ్యుయేటు విద్యా సౌకర్యాలకల్పన, పంత్‌నగర్ (ఉత్తర ప్రదేశ్‌లో) వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపన చెప్పుకోదగ్గవి.

హిందీలోను, ప్రాంతీయ భాషలలోనూ 1961 జనవరిలో ప్రారంభించిన వ్యవసాయ సమాచారం రైతులకు అందజేయబడుతున్నది.

తటస్థరాజ్యాల బెల్గ్రేడ్ సమావేశం

యుగోస్లావియా జీవితాన్ని స్తంభింప జేసిందట

బెల్గ్రేడ్, సెప్టెం 5

ఇచట తటస్థ రాజ్యాల సమావేశం జరుగుచున్నందున యుగోస్లావియాలో సాధారణ జీవితం స్తంభించిపోయినది. వేలకొలది రైతులు తమ పంటచేలను విడిచి సమావేశ దృశ్యాలను టెలివిజన్‌లో తిలకించుటకు సమీప నగరాలకు చేరారు. గత నాలుగు రోజులనుండి నగరాల వీధులన్నీ నిర్మానుష్యంగా తయారయినవి. అందరూ సమావేశ దృశ్యాలను చూస్తూ, వివరాలను వింటూ కాలంగడుపుతున్నారు- టెలివిజన్ నెలకొల్పబడిన కేంద్రాలలో ప్రజలు కారులుతీరి సమావేశ దృశ్యాలను తిలకిస్తున్నారు- ఉదయం వార్తా పత్రికలు కొన్ని క్షణాలలోనే మాయమవుతున్నాయి- యథాప్రకారంకన్నా రెట్టింపు పత్రికలు అచ్చు వేయబడినా కిరమంగా లభించుట లేదు.

ఢిల్లీలో బహుమతిబాండ్ల లాటరీ

కేంద్ర ఆర్థికమంత్రిచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, సెప్టెం 5

భారత ప్రభుత్వ బహుమతి బాండ్ల రూపములో పెట్టే పెట్టుబడులన్నీ సురక్షితమయినవనీ, బహుమతులు గెల్చుకునే అవకాశం అందరికీ వున్నదనీ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి అయిదవ బహుమతి బాండ్ల లాటరీకి ప్రారంభోత్సవంచేస్తూఅన్నారు. కొంతమంది స్త్రీలు బహుమతి బాండ్ల నెంబర్ల జాబితాలను చేతులలో పుచ్చుకుని హాజరయినారు.

బహుమతిబాండ్ల పథకం ప్రవేశపెట్టినప్పుడు ప్రజలలో ఉత్సాహము ఎక్కువగా కన్పించినదనీ, తర్వాత కొంచెం తగ్గినదనీ, త్వరలోనే తిరిగి ఆ ఉత్సాహం చేకూరగలదని ఆశిస్తున్నాననీ, మొదట్లో కొన్ని ఫిర్యాదులు కూడా వచ్చాయనీ, వెంటనేఇబ్బందులనూ, అపోహలను తొలగించడంవల్ల ఇప్పుడు ఫిర్యాదులకు తావులేదనీ, బహుమతి గెల్చుకునే అవకాశం. ఆశ పడితివారికి వున్నందున వీటివల్ల ప్రజలలో ఉత్సాహం కలుగుతున్నదనీ కూడా ఆయన చెప్పారు. కొంతమంది అది జూదమనుకున్నారుగాని, జూదంలో గెలుపువుంటుంది లేకపోతే అంతా పోతుందనీ, భారత ప్రభుత్వ బహుమతి బాండ్ల విషయంలో అట్టి భయం లేదనికూడా చెప్పారు.

ప్రజలు తమ ఆదాయంలో కొంత మొత్తాన్ని పొదుపుచేసి, పంచవర్ష ప్రణాళికలకు తోడ్పడుతారన్న ఉద్దేశ్యంతో బహుమతి బాండ్లు జారీ చేశారనీ దేశంలో పరిశ్రమలను, ఉత్పత్తులనూ పెంపొందించడానికి ఏడేటా కోట్లరూపాయలు కావాలనీ కూడా ఆయనచెప్పారు.

లోకసహాయక సేన శిక్షణ శిబిరం ప్రారంభోత్సవం

సుల్తానాబాదులో జిల్లా కలెక్టర్ చే

కరీంనగర్, సెప్టెం 5

సుల్తానాబాద్‌లో ఏర్పాటు చేసిన లోకసహాయక్ సేన 7వ శిక్షణ శిబిరమునకు యీనెల 1వ తేదీన కరీంనగర్ జిల్లాకలెక్టర్ సయ్యద్ నూరుల్ హసన్ జాఫ్రీ ప్రారంభోత్సవము చేశారు. ఈ శిబిరంలో 525 మంది శిక్షణపొందుటకు వీలు కల్పించబడినది. శిబిర ప్రారంభోత్సవ సభలో శ్రీ పి. రామచంద్రరావు శిక్షణ పొందు అభ్యర్థుల నుద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమానికి ముందు శిబిరంవద్ద కలెక్టర్ వందనస్వీకారం చేశారు.

బ్రాజిల్ పరిశీలకునికి అధికార ప్రాతినిధ్యం

బెల్గ్రేడ్, సెప్టెం 5

బ్రాజిల్ ప్రతినిధి డిమెలో ఫ్రాంకో ఫిలియోను అధికార పరిశీలకునిగా పరిగణిస్తూ తటస్థ రాజ్యాల సమావేశాధికారులు యింతకుక్రితము చేసిన నిర్ణయాన్ని మార్చుకున్నారు.

అధికార ప్రతినిధిగా పరిగణించబడనందున డిమెలోఫ్రాంకో ఫిలియో సమావేశం నుండి వాకౌట్ చేసి జాగ్రత్తకు ప్రయాణించే ముందు బ్రాజీలియన్ దౌత్యాలయానికి అధికారులు తమ నిర్ణయాన్ని మార్చుకున్నట్లు వార్త చేరింది. ఆ విషయం తెలియుటతోనే బ్రాజిల్ ప్రతినిధి ప్రయాణాన్ని విరమించుకున్నారు.

రాష్ట్రాభివృద్ధి ఋణమునకు వరంగల్ మార్కెట్ కమిటీ విరాళం

హైద్రాబాద్, సెప్టెంబర్ 5

రాష్ట్ర అభివృద్ధి ఋణమునకు రూ. 30వేలు విరాళమివ్వడానికి వరంగల్ మార్కెట్టు కమిటీ (పాలక వర్గం) నిశ్చయించింది.

విద్యార్థులు మంచి ప్రవర్తన, క్రమశిక్షణ అలవర్చుకోవాలి

వివేకవర్ధని కళాశాల సభలో రాష్ట్ర గవర్నర్ ఉద్బోధ

హైద్రాబాదు, సెప్టెం 5

రేపటి దేశనాయకులుగా తయారయేందుకు విద్యార్థులు విశాల దృక్పథాన్ని పెంపొందించుకోవాలని రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ నిన్న జరిగిన వివేకవర్ధని కళాశాల ఎ. యం. ఐ. యి. సెక్షన్‌కు చెందిన విద్యార్థుల సిబ్బంది సభలో హితవు చెప్పారు.

గవర్నర్ శ్రీసచార్ కళాశాలవద్దకు రాగానే ఆయనకు స్వాగతమిచ్చిన వారిలో, వివేకవర్ధని ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు రాజా ధన్‌రాజ్ గిర్జీ, ఉపాధ్యక్షులు శ్రీధర్ వామన్ నాయక్, శ్రీ గోపాలరావుఎక్బోటే, కళాశాల ప్రిన్సిపాల్ కలరు.

గవర్నర్ చేసిన ప్రసంగంలో దేశములోని యువకులకు విద్యా విషయక తదితరరంగాలలో ప్రవేశించి పేరుప్రతిష్ఠలు గడించుకొనుట కవకాశమివ్వబడుతుందన్నారు. భవిష్యత్ పౌరులకు కల్పించే ప్రతి అవకాశము వల్ల యెక్కువ ప్రయోజనము కనువడుతుందని చెప్పి వారికి తగినంత శిక్షణ యివ్వవలసిన అవసరమున్నదన్నారాయన.

విద్యార్థులు మంచి ప్రవర్తన క్రమశిక్షణ అలవర్చుకోవాలని గవర్నర్ సచార్ ఉద్బోధించారు.

ప్రస్తుతం యీ రాష్ట్రంలో అమలు జరుపబడుతున్న ప్రజాస్వామ్య వికేంద్రీకరణ పథకముక్రింద సేవాదృక్పథంతో కృషిచేయడమే కాక యితరులను కూడ కార్యోన్ముఖులను చేయగల వేలాది నాయకులు యిక్కడ అవసరమయివున్నారని ఆయన తెలియచేశారు.

తర్వాత శ్రీధర్ వామన్ నాయక్ వివేకవర్ధని ఎడ్యుకేషన్ సొసయిటి చరిత్రను, అది చేసున్న కృషిని వివరించారు. సొసయిటి కార్యదర్శి నివేదికను అందచేశారు.

కర్నూలు డి.సి.సి. చే కాంగ్రెసు అభ్యర్థుల సిఫారసు

కర్నూలు, సెప్టెంబర్ 5

కర్నూలుజిల్లా కాంగ్రెసు సంఘ కార్యవర్గ సమావేశము అధ్యక్షుడు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య అధ్యక్షతన ఆగస్టు 31న స్థానిక పుర పాలక రహదారి బంగళాలో సమావేశమై 1962లో జరిగే సాధారణ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను సిఫారసు చేసింది. 21 మంది సభ్యులకు గాను 20 మంది హాజరయినారు.

సభాప్రారంభంలో కార్యదర్శి శ్రీ సి. వెంగయ్య కోడుమూరు శాసన సభ నియోజకవర్గము (రిజర్వుడు)నకు ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య పేరును ప్రతిపాదించారు. జిల్లా పరిషదధ్యక్షులు శ్రీ కె. విజయభాస్కర రెడ్డి శ్రీసంజీవయ్య పేరునువ్యతిరేకించాలనిపైటలుగుపరిగినది 18మంది బలపరిచ

పసిఫిక్ సైన్సు కాంగ్రెసు

22 మంది భారతీయ శాస్త్రజ్ఞులు

హానలూలూ, (హవాయి) సెప్టెం 5

ఇక్కడఆగస్టు21నప్రారంభమయిన పసిఫిక్ సైన్సు కాంగ్రెసు దశమ సమావేశంలో 22 మంది భారతీయ శాస్త్రజ్ఞులు పాల్గొన్నారు.

పసిఫిక్ ప్రాంతంలో వర్తమాన శాస్త్రపరిశోధనలను సమీక్షించటాన్ని ఉద్దేశించబడిన ఈ సమావేశాన్ని వాషింగ్టన్‌లోని నేషనల్ అకాడమి ఆఫ్ సైన్సెస్, హానలూలూలోని బెర్నిస్ పి. బిషప్ మ్యూజియమ్ కలిసి హవాయి యూనివర్సిటీసహకారంతో ఏర్పాటు చేస్తున్నవి. ఆగస్టు 21 నుంచి సెప్టెంబరు 5 వరకు జరిగే ఈ సమావేశాలలో 40 దేశాలకు చెందిన 1200 మంది శాస్త్రవేత్తలు పాల్గొంటున్నారు.

పెట్టుబడికి తగిన లాభమొసంగునట్టి సదవకాశము

గొప్ప వేలం అమ్మకం

నగరములో ప్రముఖ వ్యాపార కేంద్రమైన సుల్తాన్‌బజార్‌లో హస్మత్‌గంజ్ సిమెంట్‌రోడ్డు ప్రక్కన ఒకటి, రెండంతస్తులు 11 భాగములు గలిగినట్టి బిల్డింగు

7-9-1961 గురువారం ఉ॥ 11-00 గం. వేలం వేయబడును. పై భవనమును 11 విడిభాగములుగా చేయబడి వీటిలో షాపులు, నివాస గృహములు, గోదాములకు తగియున్నట్టి వాడిన ఎక్కువపాటదారు పేర అమ్మబడును.

వివరములుగల కరపత్రములు పంచిపెట్ట బడుచున్నవి.

జె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్

దివాన్‌దేవిడి, హైద్రాబాద్.

ఫోన్: 5111



జోన్ కెమికల్ కంపెని, బొంబాయి-13





సికింద్రాబాద్‌లో తాజ్‌మహల్ హోటల్, సరోజినీదేవిరోడ్డునందు ప్రతి నెల 8 వ తేదీన ఉ॥ 9-00 నుండి 12-00 వరకు.

హైద్రాబాద్‌లో న్యూ తాజ్‌మహల్ హోటల్ (లాడ్జింగ్ సెక్షన్) పూర్వపు ఇండియన్ కాఫీహౌస్, రెసిడెన్సీ రోడ్డు నందు ప్రతి నెల 9 వ తేదీ ఉ॥ 9-00 నుండి 12-00 గం॥ మా డాక్టరును సంప్రదించవచ్చును.



హైద్రాబాదు-ఎ

గురువారం, సెప్టెంబరు 7

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని: 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 విజయవాడవలె 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 సంగీత పరిచయ కార్యక్రమము, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు, (విజయవాడనుండి రిలే), 12-10 మాధ్యమిక పాఠశాలలకు, (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 శ్రీ సంసార్ (ఉర్దూ), 1-30 రేడియో కళాశాల, (విజయవాడ నుండి రిలే), 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ విలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ విలె, 2-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాఠీ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 కలం ఎ-షేర్, 7-30 టాగూర్ కవిత్వములోవిశ్వజనీనత, ప్రసంగము, సి. నారాయణరెడ్డి, 7-40 విరామ సంగీతం, 7-45 రాగం, తానం, పల్లవి, (మద్రాస్ నుండి రిలే), 8-30 రేడియో న్యూస్‌రీల్, 8-40 విరామ సంగీతం, 8-45 బాపూరావ్ : ఖయాల్ 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 రవీంద్రుని "లెట్ మైకంట్రీఅవేక్"కు తెలుగు (విజయవాడ నుండి రిలే), 10-00 బాపూరావ్ : ఖయాల్, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైద్రాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైద్రాబాద్ ఎ వలె, 12-10 ఎస్. ఎల్. ఎన్. శాస్త్రి: వయొలిన్, 12-30 హైదరాబాద్ ఎ వలె. 1-00 కె. ఎస్. నారాయణ స్వామి. వీణ, 1-30 హైద్రాబాద్ ఎ వలె, 2-00 తిరుప్పావై: పింజమూరి వరదరాజ అయ్యంగార్, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 హైద్రాబాద్ ఎవలె, 9-00 అం-వా, 9-15 లలిత సంగీత: వి. వసంత, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తిరంజని: 6-55 ప్రసార విశేషాలు, 7-00 తె-వా. 7-15 ఆముదాలపల్లి వెంకటపతి: నాదస్వరం, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం.వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 లలిత సంగీతం, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 వీణ: నిలయ విద్వాంసుడు, 12-10 కార్మికుల కార్యక్రమము, (హైద్రాబాద్ నుండి రిలే), 1-00 ఆముదాల పల్లి వెంకటపతి: నాదస్వరం, 1-30 రేడియో కళాశాల, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వార్తా చిత్రాల సమీక్ష జి. జాన్ 7-45 లలిత సంగీతం: జి. సరోజిని, 8-00 నాటిక(మద్రాస్ నుండి రిలే), 8-30 ఆకాశవాణి వాద్య బృందము, 8-45 సన్నిహితసంగీతసంప్రదాయాలు సమర్పణ: ఎన్. కృష్ణస్వామి, 9-30 అం-వా, 9-15 లలిత సంగీతం: జి. సరోజిని 9-30 ఢిల్లీనుండి రిలే, 9-50 ఆకెళ్ళ ప్రభాకర మూర్తి. 10-30 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

బి.ఇడి ట్రైనింగ్ కాలేజి విద్యార్థిసంఘ ప్రారంభోత్సవం

డా॥ రావాడ సత్యనారాయణచే వరంగల్, సెప్టెంబరు 5

గత శుక్రవారం వరంగల్ బి.ఇడి ట్రైనింగ్ కాలేజి విద్యార్థుల సంఘమునకు ప్రారంభోత్సవం చేస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఫిజిక్సు బోధనాచార్యులు డా॥ రావాడ సత్యనారాయణ "ఉపాధ్యాయ వృత్తికంటే గొప్పది దేశములో మరే వృత్తికాదు ఉపాధ్యాయులు దేశమునకు వెన్నెముకవంటి వారే కాక మంచి పౌరులను తయారు చేయుటలో-మరియు గొప్ప నాయకులను తయారు చేయుటలో వారి పాత్ర చాలా గొప్ప"దని అన్నారు.

శ్రీ సత్యనారాయణ తమ ఉపన్యాసమును పొడిగిస్తూ ఉపాధ్యాయ వృత్తి కంటే వైద్య వృత్తి చాలా గొప్పదని కొంత కాలము క్రితము అనుకునే వాడినికాని ఇరువది సంవత్సరముల ప్రత్యక్ష అనుభవానంతరము వైద్య వృత్తికంటే ఇదే చాలా గొప్పదని తెలుసుకున్నానన్నారు.

మెరాకల్సు మొదలగు వానికి అంత ప్రాముఖ్యమును ఇవ్వరాదు ఎందువల్లనంటే అవి దేశ విద్యాభివృద్ధికి గాని లేక అనుభవాలకు గాని ఏ మాత్రము దోహదకార్లు కావని అన్నారు కూడా.

శ్రీ రావాడ సత్యనారాయణ ఇంకా ఇలా అన్నారు. "రోజురోజుకు విద్యా ప్రమాణం నన్నగిల్లి పోతూంది 85%లు విద్యార్థులు తమ పరీక్షలలో ఉత్తీర్ణులుకావటంలేదు. కారణం ఉపాధ్యాయులలో, విద్యార్థులలో మరియు పరీక్షాధికారులలో లోపాలు ఉండటమే. మరియు ఈ విషయంలో వారు తగినంత శ్రద్ధ తీసుకొనక పోవటమే. ఇదియునుగాక దేశములో విద్యాస్థాయి చాలా తక్కువగా యుండటం, విద్యా విషయమువయి ఏర్పాటుచేయబడిన విద్యా కమీషన్ లు ప్రభుత్వానికి సరియైన సూచనలు ఇవ్వక పోవటం కూడా కారణ"మని అన్నారు.

ఈ పరిస్థితులను బాగు పరచటానికి ఒక్క ఉపాధ్యాయుడే సమర్థుడంటూ వారు శ్రద్ధవిద్యార్థులపట్ల సామ భూతి మరియు పరిస్థితుల కనుగుణముగా విద్యార్థుల మానసిక తత్వమును మార్చుటకు ప్రయత్నించాలన్నారు.

విద్యార్థులలో క్రమశిక్షణా, గొప్ప తనం మరియు నైతికవిలువలను పెంపొందించటానికి ఉపాధ్యాయులు ప్రయత్నించాలని కూడా వారు ఉపాధ్యాయులు,విద్యార్థులనుద్దేశించిబోధించారు. దీని వలన భారతీయ సమాజం కూడా బాగుపడగలదని అన్నారు.

ఈ సమావేశములో శ్రీయుతులు: వి. వి. రాఘవాచారి గారు, యం. ఎల్. సి. జి. ముత్తారెడ్డిగారు, శ్రీమతిశారదాబాయి వెంకటస్వామి, కాలేజి ప్రధానోపాధ్యాయురాలు కూడా ప్రసంగించారు.

ఈ సమావేశానికి శ్రీ ఆర్. శ్రీశైలం అధ్యక్షత వహించారు. శ్రీ జడ్‌సన్ కృతజ్ఞతలు తెల్పారు.

అక్టోబర్ మొదటి వారంలో బొంబాయికి గగారిన్ ఆగమనం

బొంబాయి, సెప్టెంబర్ 5

ప్రప్రథమంగా అంతరిక్షయానం చేసిన యూరీగగారిన్ అక్టోబర్ 3,4 తేదీలలో బొంబాయిలో నుంటాడని నేడిచట ప్రకటించబడింది.

ఇండో-సోవియట్ సాంస్కృతిక సంఘం భారత దేశాన్ని దర్శించాల్సిందిగా ఆయనకు ఆహ్వాన మంపియుండెను. రష్యా వీరునకు ఘన స్వాగత మిచ్చుటకు వివిధ వర్గాలకు చెందిన వ్యక్తులతోకూడిన ఒక పౌర సంఘం యేర్పాటు చేయబడుతుంది. ఈ సంఘంలో సభ్యులుగా చేరదలచిన వ్యక్తులు రు. 50, సంస్థ రు. 100 సభ్యత్వరుసుము చెల్లించాల్సి వుంటుందట.

పారిశ్రామిక వివాదం

హైద్రాబాదు, సెప్టెం 5

గుంటూరులోనిపాదర్తిరత్నంఅండ్ కంపెనీ పొగాకు వర్తకుల - యజమానులకూ, షేక్ మీరా సాహెబ్ అనే డ్రైవరుకు మధ్య అతనిని పనిలో నుంచి తొలగించిన విషయములో ఏర్పడినపారిశ్రామికవివాదం పరిష్కారార్థమై గుంటూరులోని కారికవివాదాల న్యాయస్థానానికి నివేదించ బడినది ఈ వ్యవహారంలో గుంటూరు పట్టణ పొగాకు కార్మిక సంఘం, శ్రీ మీరాసాహెబుకు ప్రాతినిధ్యం వహిస్తున్నది.

"చిత్రకళా విశారద"కు సన్మానం

తెనాలి ముద్రాపక ప్రచురణ కర్తలచే

తెనాలి, సెప్టెంబర్ 5

చిత్రకళా విశారద శ్రీ గోలి శేషయ్యను స్థానిక ముద్రాపక ప్రచురణకర్తలు తెనాలిలో ఆగస్టు 27వతేదీన ఘనముగా సన్మానించారు.

ఈ సమయంలో బాలికోన్నత పాఠశాలయందు జరిగిన సభకు శ్రీ కాశీనాధుని శివరావు (ఓరియంట్ ప్రెస్) అధ్యక్షత వహించారు.

ప్రారంభంలో శ్రీయుత ఉప్పలపాటి లక్ష్మీనారాయణ గుంటుపల్లి రామమూర్తి ప్రార్థనా గీతములు గానం చేశారు.

సభాధ్యక్షులు శ్రీ శివరావు ప్రసంగిస్తూ శ్రీ శేషయ్య చిత్రకళలో అందెవేసిన చేయి అని ఆ కళలో ఔన్నత్యస్థితిని పొంది పెద్దల మన్నన లను పొందినారని అన్నారు.

శ్రీ రాచా బత్తుని భావనాఋషి ఆహ్వాన సంఘం తరపున సన్మాన పత్రమును, శ్రీ శివరావు కాశ్మీరు శాలువను శ్రీ శేషయ్యకు సమర్పించారు.

శ్రీ జాషువాకవి ప్రసంగిస్తూ శ్రీ శేషయ్యతో తమకు చాలా కాలము పరిచయం వున్నదని సనాతనమయిన పద్ధతిలో చిత్రములను రసజ్ఞులకు కూడా, ఇంపుగా వ్రాసేప్రతిభ వారికున్నదని వారువ్రాసిన చిత్రములను అచ్చువేయించి మార్కెట్టులో పెట్టి డబ్బువచ్చేటట్లు చెయ్యాలని, ప్రతి వానికి ప్రబోధం కలిగే ప్రబలకు పనికివచ్చే బొమ్మలను వ్రాయాలన్నారు. బొమ్మలనుచూచి మనస్సు మారుతుంది. మనుష్యులలో మార్పు వస్తుందన్నారు. అపుడు లోకానికి ఉపకారము చేసినవాళ్ళవుతారు.

శ్రీ మల్లాది దేవేంద్రుడు ప్రసంగిస్తూ యిలా అన్నారు. కళ అంటే జీవం జీవంఅంటే చైతన్యంచైతన్యము జీవము, ప్రాణంగల ప్రతి వస్తువుకు కళతో సంబంధం వున్నది. చైతన్యము లేదనుకొంటున్న జడవస్తువులకు కూడా, కళతో సంబంధం వున్నది కాబట్టే తెలిసినా, తెలియకపోయినా దీనికి కళయున్నది. దీనికి కళలేదు. అంటున్నారు బ్రతికియున్న వారికి శవం కళపడిందన్నారు. చచ్చిపోయిన వారికి శవంకళ లేదంటున్నారు. కాబట్టి సర్వత్రా యుండేకళసత్యవస్తువుగా తెలుతున్నది. సత్యవస్తువు ఒకటే యని శాస్త్రము చెప్పుచున్నది. అది ఆత్మయని బ్రహ్మమని అంటున్నారు. కాబట్టే కళ ఆత్మవలె బ్రహ్మవలె సర్వకాలా నిత్యంగా వుండేదని తాత్పర్యము అంటా రామమయం అంటే అర్థం- అంతా కళామయమన్నమాట. అట్టి కళోపాసకుడు శ్రీ శేషయ్య

శ్రీ ఆవుల గోపాల కృష్ణమూర్తి మాట్లాడుతూ శేషయ్యలో విగూఢముగా విశేషమయిన ప్రతిభ యున్నది. గుంటూరులో ఆంధ్ర నంసత్ వారు, శ్రీ ఏకా ఆంజనేయులు తెనాలిలో శాలూకా గ్రంథాలయమువారు, సన్మానించటం జరిగింది. హృదయ పూర్వకముగా చేసే ఈ సన్మానము విశిష్టమయినది. కళానైపుణ్యంతోపాటు సాధుశీలత్వము కూడా వుండడం, జనసమ్మతం సంపాదించుకోవటానికి కారణమైనది. గౌరవనీయులయిన త్రివేది బూర్గుల కట్టు దేశ్‌ముఖ కామరాజ్, వి. గోపాలరెడ్డి, మొదలగు అనేక ప్రముఖుల రేఖాచిత్రములను సమావేశములో గీచి కౌశల్యాన్ని ప్రదర్శిస్తూ శ్రీ శేషయ్యగారు సిద్ధహస్తులయినారు. 30 ఏండ్లుగా నిగ్రహముగా పెట్టుకొని కళలో ప్రతిభను సాధించి రాణింపునకు వచ్చారు.

శ్రీ మాధవపెద్ది నాగభూషణం ప్రసంగిస్తూ చిత్రకళకు వుండవలసిన గౌరవ ప్రతిపత్తులు తగ్గుచున్నవని, ఏ ప్రముఖవ్యక్తి వచ్చినా సభలో శ్రీ శేషయ్య వారి రూపమును యథాతథంగా ముద్రించినట్లుగా రేఖాచిత్రములను వ్రాయుట తామనేకసార్లు చూచామని, యితోధికంగా కళారాధన చేయుటకు యింకా గొప్పగా ఉచితముగా సన్మానించటానికి ప్రయత్నం జరగాలన్నారు.

కాకుమాను సుబ్బారావు పడాల కోటయ్య, యస్. మాధవరావు సి-హెచ్. శివరామయ్య ప్రభృతులు కూడా ప్రసంగించారు.

శ్రీ శేషయ్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములవారికి ముద్రావక ప్రచురణ కర్తలకు తమ కృతజ్ఞతలెల్పారు. శ్రీ పి- లక్ష్మణరావు వందన సమర్పణ చేశారు.

ప్రథమములో శ్రీ శేషయ్యగౌరవార్థం అల్పాహార విందు జరిగినది

ఉపరాష్ట్రపతికి 73 సంవత్సరాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5

ఉపరాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణన్‌కు నేటితో 73 సంవత్సరాలు నిండినవి. జన్మదినాన్ని పురస్కరించుకొని క్యాబినెట్ మంత్రులు, ఎం.పి.లు అధికారులు, అనధికారులెందరో నేటి వుదయం అయనను కలిసి శుభాకాంక్షలందజేశారు.

కేంద్ర హోంమంత్రితో పంజాబ్ ముఖ్యమంత్రి సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెం 5

పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కయిరన్ గత రాత్రి కేంద్ర హోంమంత్రి లాల్‌బహద్దుర్ శాస్త్రితో 70 నిముషాలసేపు దీర్ఘ చర్చను జరిపారు.

నిన్న సాయంత్రము చండీగర్ నుండి సర్దార్ కయిరన్ ఇక్కడికి వచ్చారు. నిరశనదీక్షలోఉన్న అకాలీ నాయకుడు తారాసింగ్ ఈమధ్యచేసిన ప్రకటనల దృష్ట్యా కేంద్ర హోంమంత్రితో పంజాబీసూబాపై ఈతను సంప్రదించి ఉండవచ్చునని తలచబడుతున్నది. కయిరన్ తమ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిపోషణకు ఎట్టి భంగము ఉండదని కేంద్ర హోంమంత్రికి హామీ ఇచ్చారట.

మహారాష్ట్ర పాలపథకాలకు ఆస్ట్రేలియా సహాయం

బొంబాయి, సెప్టెంబర్ 5

మహారాష్ట్ర రాష్ట్రంలోని పాల పథకాలకు పాలసీసాలను భద్రపరచు క్యాబినెట్లను, మిల్క్‌బార్ పరికరాలను కొనంబో ప్రణాళిక క్రింద ఆస్ట్రేలియా ప్రభుత్వం బహూకరించుటకు తలపెట్టింది. వీటి విలువదాదాపు 15 లక్షలుంటుంది. క్యాబినెట్లను, ఇతర పరికరాలనెన్నుకొనేందుకై డెయిరీడెవలప్‌మెంటు కమిషనర్ శ్రీ డి. ఎస్. ఖురోడి రేపు ఆస్ట్రేలియాకు బయలుదేరుతున్నారు.

మెసర్స్ కల్వ సూర్యనారాయ

ఉస్మాన్‌గంజు కమిషన్ ఏజంటు

ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, సెప్టెం 5

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్లు బియ్యం	57-00 59-75
గుజ్జలు ,,	62 00 63-00
నెం 19 నెంబర్లు	58-00 60-00
దొడ్డు బియ్యం	56-50 57-00
గర్కులు	52-00 53-00
నానకరాలు	60-00 62-80
బంగారుతీగెలు	65-00 67-50
గొట్టెబియ్యం	52-00 53-00
24 నెంబర్లు	65-00 66-00
ఎస్.కె.కె. బియ్యం	52-00 53-00
కొత్తసాంబర్లు	65-00 67-00
పాతసాంబర్లు	66-00 73-00
కుసుమబియ్యం	60-00 62-50
వచ్చుజొన్నలు	28-00 30-00
చట్టిజొన్నలు	28-00 32-50
తెల్లజొన్నలు	33-00 36-00
పసుపు	115-00 120-00
కందులు పెద్దవి	40-00 43-00
కందులు చిన్నవి	35-00 36-00
మినుములు	45-00 48-00
సెనగలు	33-00 37-05
పెసలు	34-00 37-70
పులవలు	32-00 33-00
బెల్లం	28-00 35-00
మిరపకాయలు	80-00 130-00
చింతపండు	60-00 95-00
వుల్లిగడ్డ	28-00 35-00
యెల్లిగడ్డ	74 00 85-00
తెల్ల నువ్వులు	91-00 103-00
ఆముదాలు	64-00 67-00
దనియాలు	85 00 95-00
కుసుమలు	44-00 45-00
యిలాతిపల్కు-పెద్దది	43-00 46-00
యిలాతికాయసం॥18	115-00 117-50
జన్సి గోధుమలు	53 00 56-00
శర్బతి గోధుమలు	50-00 52-00
పత్తిగింజలు	49-00 50-00
కందిపప్పు పెద్దది	84-00 87-00
కందిపప్పు చిన్నది	57-00 59-00
సెనగపప్పు	50-00 53-00
మినుపపప్పు	54-00 55-00
పెసరపప్పు	67-00 70-00
పల్కునూనె 10 కిలో	57-00 54-25
కల్నిపిండి	21-00 21-06
అనుములు	23-50 23-74

ఈప్రకారము యీరోజు అయిన ధరలువ్రాయించినాము. గిట్టినవరకులు పంపవచ్చును తెప్పించుకోచ్చును

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య సిద్దంబర్ బజారు

ఫోన్ నెం. 4890.

హైద్రాబాదు, సెప్టెంబర్ 4

బంగారము	148-75
అశోక్ చీపులు	144-00
సవరన్	95-00
వెండి 100 తు.	286-50
చిల్లర	2-40

బిహార్ భూసంస్కరణల బిల్లు

15 రోజుల చర్చ అనంతరము రాష్ట్ర శాసనసభచే ఆమోదం

పాట్నా, సెప్టెంబర్ 5

భూ సంస్కరణలకు సంబంధించిన వ్యవసాయ కమతాల గరిష్ఠ పరిమితి బిల్లును బిహార్ శాసన సభ గతరాత్రి ఆమోదించినది. ఈ బిల్లుపై పదిహేను రోజుల పాటు చర్చ జరిగింది. నిన్న పన్నెండు గంటల పాటు సమావేశమై శాసన సభ దీనిని ఆమోదించింది.

ఈ బిల్లును అనుసరించి ఒక్కొక్క వ్యక్తి మొదటి తరగతి భూమి అయిన 20 ఎకరాలు, రెండవ తరగతిదైన 30 ఎకరాలు, మూడవ తరగతి భూమి అయిన నలుబది ఎకరాలు, నాలుగవ తరగతికి చెందినదయిన ఏబదిఎకరాలు, ఐదవ తరగతికి చెందినదైన 60 ఎకరాలను గరిష్ఠ ప్రమాణంగా ఉంచుకొనవచ్చును. భూముల నాణ్యతను బట్టి తరగతులుగా విభజించడం జరిగింది.

రామచంద్రపురం

ప్రత్యేకాధికారి పదవీకాలం పొడిగింపు

హైద్రాబాదు, సెప్టెం 5

తూర్పు గోదావరి జిల్లాలోని రామచంద్రపురం, తునిలలో 1961 అక్టోబరు 1 వ తేదీ నుండి మరో మాసాలవరకు గాని లేక మునిసిపల్ యెన్నికలయి (మున్సిపల్ అధ్యక్షుని యెన్నిక కూడా) పోయేవరకుగాని లేక యేదిమొదలయితే ఆ తేదీ వరకు మున్సిపాల్టీల ప్రత్యేకాధికారుల పదవీ కాలం పొడిగించాలని ప్రభుత్వము ఆదేశించింది. శ్రీకాకుళం జిల్లా పార్వతీపురంలో 1961 అక్టోబరు 1 వ తేదీ నుండి మరో నెల రోజుల వరకు గాని లేక మున్సిపల్ యెన్నికలయి (మున్సిపల్ అధ్యక్షుని ఎన్నిక కూడా) పోయే వరకు లేక యేది ముందు జరిగితే ఆ తేదీ వరకు మున్సిపాల్టీ ప్రత్యేకాధికారి పదవీ కాలం పొడిగించాల్సిందిగా కూడా ప్రభుత్వము ఆదేశించింది.

విద్యానగర్ కాలనీ యువక సమితి

హైద్రాబాద్, సెప్టెం 4

విద్యానగర్ కాలనీలోని శ్రామిక యువకులు - విద్యార్థులు కలిసి నూతనముగా ఒక యువక సమితి స్థాపించుకున్నారు. అభ్యుదయ యువక సమితి (ముషీరాబాదు) కన్వీనరు శ్రీ కె. యాదవరెడ్డి అధ్యక్షతన ఎన్నికలు జరిగి క్రింది కార్యవర్గము ఎన్నుకోబడినది:

అధ్యక్షులు: వి. వి. గోపాల్ రావు, ఉపాధ్యక్షులు: కృష్ణకుమార్ ప్రధాన కార్యదర్శి: యమ్ శివరాజ్, కార్యదర్శి: రఘునందన్, కోశాధిపతి యస్ నర్సిమ్మ: సి. హెచ్, సుబ్బారావు, మొహమ్మద్ యూసుఫ్, వి. సత్యనారాయణ, వై. యాదగిరి, యమ్. అలీ ఖాన్, రాజారావు (సభ్యులు).

శ్రీనగర్‌కు కామన్వెల్తు కార్యదర్శి ఆగమనం

శ్రీనగర్, సెప్టెంబర్ 5

విదేశీయాంగ మంత్రిత్వ శాఖ కామన్వెల్తు కార్యదర్శి శ్రీ వై. డి. గుండేలియా ఒకవారం రోజులపాటు కాశ్మీర్‌ను దర్శించేందుకై మొన్న ఇచటికి వచ్చి నిన్న ప్రధాని బక్షీగులాంను, కొందరు మంత్రులను కలిశారు

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌నుండి కాశ్మీర్‌కున్న ప్రమాదాన్ని గూర్చి శ్రీ గుండేలియా చర్చలు జరుపుతారు

8 వ సంయుక్త వారము

ఎ. వి. ఎమ్స్.

ఛాయ

(హిందీ)

ప్రభాత్ - హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-45. 6-15, 9-30.

ప్యారడైజ్ - సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు: 6-15. 9-30.

(Bahar)

5 వ సంయుక్త వారము!

మిత్రా ప్రొడక్షన్స్:

బసంత్

తా: నూతన్. పద్మిక పూర్, మినోముంతాజ్, ప్రాణ్.

దర్శకత్వం:- బి. మిత్రా.

సంగీతం: ఒ. పి. నయ్యర్

అశోక్ - హైద్రాబాద్.

2 ఆటలు: 6-15, 9-30.

—మహేశ్వరీ పిక్చర్స్ విడుదల.

3 వ వారం

నేడు, రేపు

ప్రతిరోజు సా॥ 2-30 గం॥

ప్రత్యేక మ్యాటినీలు.

ఇంటిగుట్టు

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, రేలంగి, ఆర్. నాగేశ్వర్ రావు.

కమల్ టాకీస్

చాదర్ ఘాట్.

నేటి రాత్రి నేటి రాత్రి

విశ్వశాంతి ప్రొడక్షన్స్ వారి

వరకట్నవ్రతం

(తెలుగు)

తా॥ కాంతారావు, రాజనాల, బాలకృష్ణ, ముక్కామల, సత్యనారాయణ, కృష్ణకుమారి, మీనాకుమారి, అదోనిలక్ష్మి, అన్నపూర్ణ.

దీపక్ మహల్ - హైద్రాబాద్. 3 ఆటలు: 3-00, 6-15, 9-30 గం॥

చిత్రా - సికింద్రాబాద్. 2 ఆటలు: 6-15, 9-30 గం॥

మార్కండేయ- వరంగల్.

గమనిక:— దీపక్ మహల్ -హైద్రాబాద్ లో ప్రతిరోజు 3 ఆటలు.

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

నేటిరాత్రి నేటిరాత్రి

రాజశ్రీ ప్రొడక్షన్ వారి

శభాష్ రాముడు

(కొత్తప్రింటు) (తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, దేవిక, ఆర్. నాగేశ్వరావు, గుమ్మడి, రేలంగి, కిరిజ.

రాజేశ్వర్- సికింద్రాబాద్

ఆటలు: 6-00 మరియు 9-30.

ఆఖరి (2) రోజులు మాత్రమే.

అన్నపూర్ణా వారి

దొంగరాముడు

(కొత్త ప్రింటు) (తెలుగు)

తా: నాగేశ్వర్రావు, సావిత్రి, జమున, జగ్గయ్య, రేలంగి, సూర్యకాంతం, ఆర్. నాగేశ్వర్రావు.

కమల్ టాకీస్- హైద్రాబాద్

ఆటలు: 6-00 మరియు 9-30.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము, చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిస్టరైన కంట్రాక్టర్లు, ప్రసిద్ధివహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడు చున్నవి. టెండర్లు ప్రతిదానికి నియమితమైన తేదీలలో సాయంత్రం 3-00 గంటల వరకు హైద్రాబాదు ప్రధాన కార్యస్థానముగా గల మెదకుసర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరు గారిచే స్వీకరించ బడును.

అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరుదార్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించ బడుదురు.

పనుల పేర్లు	కంట్రాక్టు పద్ధతి	బయానా ధనం మొత్తము	టెండరు పత్రముల ధర అమ్మకపు పన్నుతో సహా	టెండర్లు స్వీకరించు తేది	టెండర్ల అమ్మకపు తేది
మహబూబ్ నగర్ జిల్లాలో, హైద్రాబాదు- కర్నూలు రోడ్డుపై మైలు 62/4 వద్ద ఒక వంతెన నిర్మాణము.	K2	రూ. 7215/-	రూ. 27-54	20-9-61	8-9-61 నుండి 18-9-61

ప్లానులు, స్పెసిఫికేషన్‌లతోసహా టెండరు పత్రములు దిగువ సంతకముచేసిన అధికారి కార్యాలయము నుండి అమ్మకముపన్నుతో సహా రొక్కంగా చెల్లించి పై వ్రాయబడిన తేదీలలో ఆఫీసు పనిచేయు ఏరోజునైనా ఉదయం 10-00 గంటల నుండి సాయంత్రము 5-00 గంటల వరకు పొందవచ్చును.

(సయ్యద్ హసన్ అలీ)

సూపరింటెండింగ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి., మెదక్ సర్కిల్, హెడ్‌క్వార్టర్ హైద్రాబాద్.

న్యూయార్కుపత్తి

న్యూయార్క్, సెప్టెం 5
ప్రారంభము 84. 48
ముగింపు 84-49

నేడే చూడండి!

యస్. డి. నారంగ్స్:

మోడర్న్ గర్ల్స్

తా: ప్రదీప్‌కుమార్, నయీదా ఖాన్, నళినీ ఛోంకర్, జానీవాకర్.

సంగీతం: రవి.

బసంత్ - హైదరాబాద్.
3 ఆటలు: 3-30, 6-30, 9-30

అజంతా - సికింద్రాబాద్.
2 ఆటలు: 6-30, 9-30.

మరియు

హనుమాన్ - రాయ్‌చూర్
మెజిస్టిక్ - జాల్నా
పేరోజ్ - పర్భనీ

మూవీస్ ప్రైవేట్ లి., విడుదల.

నేటి రాత్రి
షీష్‌మహల్ వారి:

బట్వారా



తా॥ నిరూపరాయ్, ప్రదీప్‌కుమార్, రెహమాన్, శశికళ, జవహర్ కౌల్, జీవన్, లీలాచట్నీస్, జగ్‌దీష్ సేఠి, వాస్తి, వి. గోపాల్ (నూతననటుడు)

దర్శకత్వం: కరుణేశ్ ఠాకుర్.

సంగీతం: ఎస్. మదన్.

లిరిక్స్: మజ్రూహ్.

లిబర్టీ - హైదరాబాద్
ప్రకాష్ - మంగళ్‌హాట్
ఆటలు: 6-15, 9-30 గం॥
శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

నగర వార్తలు

విఠలేశ్వర దేవాలయములో కృష్ణజయంతి

గౌలిగూడ శ్రీ విఠలేశ్వరదేవాలయమునందు యీ నెల 2 న ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘ అధ్యక్షులగు శ్రీ పోలం వీరయ్య అధ్యక్షతన 99 వ శ్రీకృష్ణ జయంత్యుత్సవము జరుపబడినది. దాదాపు ఒక వెయ్యిమంది సంఘీయులు పాల్గొనిరి. సాయంత్రము 6 గంటలనుండి 7 గంటలవరకు హవనం, రాత్రి 7 గం॥ నుండి 9 గంటల వరకు భజన జరిగినవి.

అనంతరము 9 గంటల నుండి 11 గంటల వరకు సంఘాభి వృద్ధికి గాను, బాలబాలికలకు విద్యాభివృద్ధిపై పాల సహకార సంఘములు, పల్లెగ్రామములకై పలయు సహకార సంఘములు స్థాపించుకొని, ఆర్థిక పరిస్థితులు అభివృద్ధి చేసుకొనుచు, స్వచ్ఛమైన పాలు తగు ధరకు వాడకదార్లకు ముట్టించవలెను అనే విషయముపై నొక్కి చెప్పుచు, శ్రీ జి. రాజుపాల్ గడ్డము మల్లయ్య, పోలం వీరయ్య, గడ్డము గండయ్య, గిరి జాపయ్య, చిటబోయిన వీరప్ప తదితరులుఉపన్యసించిరి. తదనంతరం రాత్రి 12 గంటలకు శ్రీ కృష్ణ జననము పళ్ళాల్ తీర్థ ప్రసాదములు స్వీకరించిన తర్వాత సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీగడ్డంమల్లయ్య గారు, ఆహూతులకు, కార్యకర్తలకు ధాతలకు కృతజ్ఞతాభి వందనములు అర్పించిరి.

టాగూర్ శతాబ్ద్యుత్సవం

గౌలిపురాలోని మిత్రాక్లబ్ సభ్యులు మొన్న టాగూర్ శతాబ్ద్యుత్సవం జరిపారు. ఉత్సవ సభకు మున్సిపల్ కార్పొరేటర్ శ్రీరాజగోపాల్ అధ్యక్షత వహించారు. కేంద్రప్రభుత్వ పంచవర్ష ప్రణాళిక ప్రచార శాఖాధికారి శ్రీ కిషన్‌రావు టాగూర్ జీవితాన్ని గురించి వివరించి ఆయనసేవా నిరతిని ప్రస్తుతించారు. అనంతరము సత్యజిత్‌రాయ్ నిర్మించిన టాగూర్ చలనచిత్రం ప్రదర్శించబడినది.

నిజాంకళాశాలవిద్యార్థిసంఘ కన్నడ భాషా సమితి

నిజాంకళాశాల విద్యార్థి సంఘ కన్నడ భాషా సమితి అధ్యక్షులుగా శ్రీ కె. వెంకోబరావుఎన్నికయినారు. ఈ క్రిందివారు ఉపాధ్యక్ష కార్యదర్శి పదవులకు శ్రీయుతులు వసంత్ సాధి రాఘవేంద్ర జోషి యెన్నికైనారు.

నగరంలో రాజస్థానీ పట్టభద్రుల సంఘం యేర్పాటు

ఆంధ్రప్రదేశ్ మార్వాడీ సమ్మేళనం అధ్వర్యులు శ్రీ రాంకిషన్ దూత్ యిటీవల యేర్పాటు చేసిన రాజస్థానీ పట్టభద్రుల సమావేశంలో రాజస్థాన్ పట్టభద్రులసంఘము నెలకొల్పుటకునిశ్చయిస్తూ దీని నిర్వహణకు యీ క్రింది వారితో ఒక అడ్‌హాక్ కమిటీని నియమించటం జరిగింది.

శ్రీయుతులు బదరీ నారాయణ్ రతీ, రాంవిలాస్ ముచాని, శివనారాయణ్ లాహోతి ప్రభృతులు దీనిలో సభ్యులు.

చాదర్‌ఘాట్ నవయువక వాచనాలయ వార్షికోత్సవం

చాదర్ ఘాట్ లోని నవయువక వాచనాలయ వార్షికోత్సవము ఈ నెలలోనహైద్రాబాదు మేయర్ శ్రీ రామమూర్తి నాయుడు అధ్యక్షతన జరిగినది. శ్రీ వాసుదేవనాయక్ ఎం. యల్. ఏ. బహుమతులను పంచిరి. డిప్యూటీ మేయర్ శ్రీ వెంకటేశము, శ్రీ మీర్ అహమదు అలీఖాన్ ఎం. యల్. ఏ. ఆశీస్సులనొసగిరి. శ్రీ దివాకర్ల వేంకటావధాని, కప్పగంతు లక్ష్మణ శాస్త్రిగార్లు ఆంధ్రసంస్కృతాషలపై ఉపన్యసించారు.

రాకపోకలు

లఘుపరిశ్రమలు, అబ్కారీశాఖల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ, 1961 సెప్టెంబరు 6 వ తేదీన పగలు 1 గంటకు వరంగల్ వెళ్తారు. 1961 సెప్టెంబరు 7వ తేదీన మధ్యాహ్నం 12-30గంటలకు తిరిగి హైద్రాబాదుకు వస్తారు.

—...

రాష్ట్రాభివృద్ధి ఋణసేకరణకై జిల్లాలో కలెక్టర్ పర్యటన

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 5

1972 వ సంవత్సరంతో తిరిగి చెల్లించే రాష్ట్రాభివృద్ధి ఋణమును సేకరించుటకై జిల్లాలో కలెక్టర్ సయ్యద్ ఖాజామహబూబ్ హుస్సేన్ పర్యటన చేస్తున్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో 20 లక్షలు రూపాయలు వసూలుకావాలని నిర్ణయించబడినది.

జిల్లా అధికారులకు బ్లాక్ అభివృద్ధి శాఖాధికారులకు తహసీల్దార్లకు ప్రజల నుంచి ఋణసేకరణకై కృషిచేయాలని కలెక్టర్ సలహాయిచ్చారు.

రాష్ట్రాభివృద్ధి ఋణమునకు ధనమునమకూర్చుటకై ప్రజలు విరివిగా సొమ్ము పెట్టుబడి పెట్టి తోడ్పడాలని కలెక్టర్ ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభలలో విజ్ఞప్తిచేశారు.

...—

ఉద్యోగుల ప్రభుత్వ భీమాపథకం

హైదరాబాద్, సెప్టెంబర్ 5

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం క్రింద 1961 జులై నెలలో 872 మంది పనివారలు నమోదు చేయబడినారు. ఆస్వస్థత సౌకర్యం, విస్తరించబడిన అస్వస్థత సౌకర్యం, ప్రసూతి సౌకర్యాలక్రింద, దుర్భలురైన వారికి తాత్కాలికంగానూ, శాశ్వతంగాను లభింపజేసేసౌకర్యాలక్రింద ఈనెలలో మొత్తం రు. 85,081 లు చెల్లించారు.

నీటి సరఫరాకు ఆటంకం

జూబిలీ హిల్స్ వాటర్ రిజర్వాయర్ వద్ద సెప్టెంబరు 7 వ తేదీ గురువారము ఉదయం 6 గంటల నుంచి 8 వ తేదీ శుక్రవారం రాత్రి 9 గంటలవరకు కొన్ని అత్యవసరం అభివృద్ధి పనులు జరుపుతారు కాబట్టి జూబిలీ హిల్స్‌లో 1 మొదలు 12 వ నెంబరు రోడ్లపైగల ఇండ్లన్నింటికీ ఈ తేదీలలో ఉదయం, సాయంత్రం నీటి సరఫరా నిలిపివేయబడుతుంది. అయితే యీ ఇండ్లకు, నీటి సరఫరా వేళలు కాని సమయంలో ప్రొద్దున రాత్రి కొద్దిగా నీటి సరఫరా చేయబడుతుంది. జాల్కంపేట, బేగంపేట (చివర) ఇరామ్‌ను మాలోని ఉద్యోగుల ఇండ్ల (పైఅంతస్థు)కు ఈకాలంలో నీటి సరఫరా జరగకపోవచ్చును. కనుక యీ ప్రాంతాల్లో నివసించేవారు తమ అవసరాలను కావల్సిన నీటిని ముందుగానే నిలువచేసుకోవల్సిందిగా కోరబడుతున్నది.

అగర్వాల్ మల్టీపర్పస్ హైస్కూలు సైన్స్‌మాథమెటిక్స్ క్లబ్ ప్రారంభోత్సవం

అగర్వాల్ మల్టీపర్పస్ హైస్కూలు సైన్సు మాథమెటిక్స్ క్లబ్ ప్రారంభోత్సవం గతనెల 31 న డా. కె. వి. దేశపాండ్యే అధ్యక్షతన జరిగింది. క్లబ్ తరపున విజయనాథ్ సాజ్జేనా అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ. వి. వి. రాఘవాచారి నివేదికను అందచేశారు క్లబ్ కార్యదర్శి శ్రీ మోహన్ వందన సమర్పణ చేశారు.

హైకోర్టు న్యా॥ ఎ. శ్రీనివాసాచారి పదవీ విరమణ

ఆంధ్రప్రదేశ్‌లో హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎ. శ్రీనివాసాచారి యీనెల 9 న పదవీ విరమణ చేస్తారని తెలుస్తున్నది.

ప్రతి పదికవేతనంలో కరువు భత్యం కలిపే సమస్య

ముఖ్యమంత్రికి సమర్పింపబడిన మెమోరాండం వివరాలు

హైద్రాబాదు, సెప్టెంబరు 5

ఉపాధ్యాయుల నియోజకవర్గాలకు చెందిన శాసనమండలి సభ్యులు శ్రీ వి.పి. రాఘవాచార్యులు, కె. వి. నారాయణరెడ్డి, డి. వి. సుబ్బాశాస్త్రి గారలు గత శనివారము సెప్టెంబరు 2వ తేదీ సాయంత్రం గ్రీన్‌లాండ్స్‌లో ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యను కలిసికొని ఉద్యోగుల కరువు బత్తెము మూలవేతనముతో కలిపి వేయాల్సిందనీ, పేకమిటీ సిఫారసుల వల్లఉత్పన్నమైన తెలంగాణాఉపాధ్యాయుల సమస్యలు, ఇకపై మాత్రము ఆలస్యము చేయక వెంటనే పరిష్కరింప చేయాలనీ, ప్రభుత్వేతర పాఠశాలల్లో పనిచేసే ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు వర్తింపనున్న పెన్షన్-ప్రావిడెంటుఫండు పథకము, సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయులకు కూడా వర్తింప చేయాలనీ కోరారు. (ఈ వార్తను క్లుప్తంగా నిన్ననే ప్రకటించాము. ఎం ఎల్. సిలు ముఖ్యమంత్రికి అందజేసిన మెమోరాండంలోని వివరాలాంశాలను మా ప్రత్యేక విలేఖరి అందజేసిన మేరకు ఇక్కడ ఇస్తున్నాం. సం॥)

1959వ సంవత్సరములో పేకమిటీ సిఫారసులు అమలు జరిగిన తరువాత వచ్చిన దుస్సంఘటనలను జ్ఞప్తికితెస్తూ, కరువుబత్తెము మూలవేతనంతో కలిపివేసేటప్పుడు తొందరపడి నిర్ణయము చేయరాదని ప్రభుత్వానికి శాసనసభ్యులు హెచ్చరిక చేశారు.

వివిధ ఉపాధ్యాయుల, యన్. జి. ఓ. ల సంఘాల అభిప్రాయానుసారం ఇప్పుడు వారు పొందుతున్న మొత్తం కరువు బత్తెము, మూలవేతనముతో కలిపి వేయాలనీ, దానిలో కొంత భాగం మాత్రమే కలుపరాదనీ వారు సూచన చేశారు. అలా మూలవేతనముతో కలుపబడే కరువు బత్తెము, పేకమిటీ సిఫారసుల ప్రకారం ఇప్పుడు రాష్ట్రములో అమలులో ఉన్న కరువు బత్తెమే కావాలికాని, ఇటు తెలంగాణాలోను, అటు ఆంధ్రప్రాంతంలోను, గత్యంతరము లేక పేకమిటీ సిఫారసులకు పూర్వంగల పాత శిక్షాల స్కేళ్ళలో ఉండి పోయిన ఉపాధ్యాయులు, ఇతర నాన్‌గజిటెడ్ ఉద్యోగులు పొందుతున్న హైద్రాబాదు రాష్ట్రపు కరువు బత్తెముకాని, ఆంధ్ర కరువు బత్తెముకాని కారాదని శాసనసభ్యులు చెప్పారు. అంటే 1-11-1956 తరువాతకూడ ఉండిపోయిన వారి యొక్కయు లేదా తెలంగాణా రక్షణల క్రింద తెలంగాణా స్కేళ్ళలో ప్రమోషన్లు పొందినవారియొక్కయు ప్రస్తుత మూలవేతనానికి ఆంధ్రప్రదేశ్ పేకమిటీ సిఫారసుచేసిన కరువు బత్తెం ఎంత లభించగలదో అంత కరువుబత్తెం వారు పొందుతున్నట్లుగానే పరిగణించి వేతనములో కలిపి వేయాలన్నమాట.

ఇలా ఉద్యోగులు ప్రస్తుతం పొందుతున్న కరువుబత్తెమంతా మూలవేతనముతోకలిపినా ఉద్యోగుల కయ్యే తక్షణ లాభమేమీ ఉండదు. పైగా కరువుబత్తెమంతా కలిపివేసిన తర్వాత కూడా ఈరాష్ట్రఉద్యోగుల వేతనాలు పొరుగు రాష్ట్రాలైన మైసూరు, మదరాసు రాష్ట్రాల ఉద్యోగుల వేతనాలతో సమానముగా ఉండవు. కనుక దినదినము విపరీతంగా పెరిగిపోతున్న జీవితావసర వస్తువుల ధరల భారము నుండి ఉద్యోగులకు కొద్దిపాటియైనా విముక్తి లభించాలనీ, మన రాష్ట్రంలోని ఉద్యోగుల వేతనాలు పొరుగు రాష్ట్రాలస్థాయికైనాతీసుకరావాలనీ వారు కోరారు.

మదరాసు రాష్ట్రములో నగరములో పనిచేసే ఒక నాలుగవ తరగతి ఉద్యోగికి మొత్తము 70/- రూ. ల కనీసవేతనము లభిస్తున్నది. మన రాష్ట్రములోని వారికి, కరువుబత్తెము మూలవేతనముతో కలిపివేసిన తరువాత కూడా 60/- రూ. లే లభించగలవు. నగరేతర ప్రాంతాలలోని వారికి మదరాసురాష్ట్రములో 65/- రూ. లు గాగా మన రాష్ట్రములోని వారికి 50/- రూ. లే లభించగలవు. అలాగే ఒక సెకండరీగ్రేడు టీచరు లేక లోయర్ డివిజన్ గుమస్తాకు మదరాసులో కనీసవేతనము, నగరములో అయితే 115/- నగరేతర ప్రాంతంలో అయితే 107/- లభించగా, మనరాష్ట్రములో అంతా కలిపితే నగరములోని వారికి 92/- రూ.లు. నగరేతర ప్రాంతాలలోని వారికి 84/-రూ లు లభించుచున్నవి. ఈ అంతరాల దృష్ట్యాసే కరువుబత్తెము వేతనముతో కలిపిన తరువాత అదనముగా కరువుబత్తెము, ఇంటి అద్దె ఇవ్వడమవసరమని వారు నచ్చ చెప్పారు.

కరువు బత్తెము మూలవేతనముతో కలిపివేసిన తరువాత రూపొందింపబడే కొత్తజీతాల స్కేళ్ళలో, ఉద్యోగుల జీతము స్టేజికానీ కాకపోనీ, పైస్టేజిలో నిర్ణయించాలనీ, ఈ జీతాల పునర్విచారణ స్థానిక సంస్థలు మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకుకూడా వర్తింప చేయాలనీ కూడా, శాసనసభ్యులు కోరారు. ఉద్యోగులు కట్టిన అంచనాల ప్రకారము ఈ సూచనలన్నీ అంగీకరిస్తే, ప్రభుత్వానికి సుమారు కోటిన్నర రూపాయల అదనపు వ్యయము కావచ్చునని వారు తెలియజేశారు.

తెలంగాణా ఉపాధ్యాయుల సమస్య

కౌన్సిల్ సభ్యులు సమర్పించిన మరొక మెమోరాండములో, పేకమిటీ సిఫారసులవల్ల ఉత్పన్నమైన రెండేళ్ళకుపైగా అపరిష్కృతముగా ఉండి పోయిన తెలంగాణా ఉపాధ్యాయుల సమస్యలు సత్వరము పరిష్కరించవలసిందని కోరారు. ప్రభుత్వము తెలంగాణా ఉపాధ్యాయుల యెడ ఉదాసీన భావము కనుపరుస్తున్నదనే అభిప్రాయము ఉపాధ్యాయులలో బలపడుతున్నదనీ ఇది ప్రాంతీయ భావాలకు దారితీసే ప్రమాదమప్పుడే ఏర్పడిందనీ, చెప్పుతూ ముఖ్యమంత్రి గారు కలుగచేసుకొని ఆర్థిక విద్యాశాఖల సెక్రటరీలతో శాము చర్చలు జరిపి, ఉత్తర్వులు వెలువరించవలసిందని కోరారు. మెట్రిక్యులేటు టీచర్లకు ఇప్పటికీ 80/- రూ. ల మూలవేతనం లభించడము నెడతమ విచారాన్ని వ్యక్తపరచారు.

ఇటీవల ప్రభుత్వము ప్రభుత్వేతర పాఠశాలల్లో పనిచేసే ప్రాథమికోపాధ్యాయులకు వర్తింప చేయాలని నిర్ణయించిన ఫించన్-ప్రావిడెంటు ఫండు స్కీము సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయులకుకూడా వర్తింపచేయాలనీ పాతిక ముప్పై సంవత్సరాలు తమ శక్తినంతా విద్యాసేవకు ధారవోసి, వయసు, సత్తువ ఉడిగిన ఉపాధ్యాయులకు వార్ధక్యములో ఒక్కసారే జీవన భృతి అదృశ్యము కావడము మిక్కిలి భయంకరమని, కౌన్సిల్ సభ్యులు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. చర్చలు సుమారు 45 నిముషాలపాటు జరిగినవి. ముఖ్యమంత్రి అన్ని విషయాలు సాకల్యముగా పరిష్కరించేటట్లుహామీ ఇచ్చారు.

బద్రూకా సాయంకళాశాల

హిందీ, తెలుగు, ఉర్దూ సారస్వత సంఘాలకు సెప్టెంబరు 9 వ తేదీ సాయంత్రం 6 గంటలకు శ్రీ యుతులు నరేంద్రలూథర్, దివాకర్ల వేంకటావధాని, సయ్యద్ మహమూద్‌లు ప్రారంభోత్సవం జరుపుతారు. సాంస్కృతిక సమితిని లూథర్ సతీమణి ప్రారంభిస్తారు.

స్థానిక పరిపాలనా మంత్రి శ్రీ మందుముల నరసింగరావు సెప్టెంబర్ 8న సాయంత్రం 8 గంటలకు హైద్రాబాదు నుండి కారులో బయలుదేరి ఆదేరోజు సాయంత్రం 5-30గంటలకు మహబూబ్‌నగర్ జిల్లా కాళ్ళకొండపల్లికి చేరుకుంటారు. తిరిగి సెప్టెంబర్ 9న ఆయన నగరానికి తిరిగి వస్తారు.



(1) మొదటి చిత్రంలో కనపడే భవనం ఢిల్లీలో వున్నది. దీనిలో భారత దేశానికి చెందిన ప్రాచీన రికార్డులు పుంచబడతాయి.
(2) రెండవ చిత్రంలో గోచరించే వ్రాతప్రతులను కాశ్మీర్‌కు చెందిన గిల్జిట్‌లో సర్ అరుల్ స్టయిన్ సంపాదించారు. ఇవి భారతదేశంలోవున్న రికార్డులలో అతి పురాతనమైనవని పేర్కొనబడుచున్నవి.
(3) మూడవ చిత్రంలో యీ పత్రములను రసాయనాలతో శుభ్రంచేయటం చూడవచ్చు.

మీ గమనికకొరకు పట్టిక

క్రమ సం.	ఆస్తి	ప్రదేశము	భూమి విస్తీర్ణము చ॥ గ॥	కట్టబడి పూర్తియైన విస్తీర్ణం చ॥ గ॥	కట్టబడి విధానము	వయస్సు, సంవత్సరాలు	నెలకు	ప్రస్తుతము అద్దెయము రు.	ఇతర వివరములు
1.	బంగాళ	ఆసిఫ్‌నగర్	4,405	8,963	R. C. C. M. T. Z. S.	8	1,29,500	500/-	బేరము ఉన్నది.
2.	,,	హిమాయత్‌నగర్	1,000	4000 G.F. 8000 F.F.	R. C. C.	15	90,000	550/-	,,
3.	,,	,,	1100	4000	R. C. C.	10	75,000	200/-	,,
4.	,,	,,	800	3000	M. T.	20	45,000	200/-	,,
5.	,,	కాచిగూడ, నింబోలిఅడ్డ	600	3000	S.A.&M.T.	25	40,000	250/-	,,
6.	,,	,,	600	2500	S.A.&M T.	25	35,000	200/-	,,
7.	,,	గోషామహాల్ కుంట	900	4000	M.T.&Z.S.	30	50,000	200/-	,,
8.	,,	సీతారాంపేట	900	4000	M. T.	40	30,000	100/-	,,
9.	,,	ఖైరతాబాద్	2000	3667	M.T., S. A. Ma. T.	30	45,000	200/-	,,
10.	,,	సిద్దెంబర్ బజార్	425	1500	S. A.	25	50,000	300/- (ఖాళీగా స్వాధీనం)	భూమి విలువ సుమారు 100/- చ॥ అ॥
11.	బంగాళ (తిరిగి మ్మరమతు చేయబడినది)	సిద్దెంబర్ బజార్ బట్టల దుకాణం లైను	600	3000	M. T.	40	40,000	400/- (ఖాళీగా స్వాధీనం)	భూమి విలువ సుమారు 50/- చ॥ గ॥
12.	బంగాళ	బంజారా హిల్స్	700	2467 G.F. 1681 F. F.	S. A. & R. C. C.	15	30,000	150/- (ఖాళీగా స్వాధీనం)	బేరము లేదు. మధ్య తరగతులకు ఉపయోగము.
13.	ఇల్లు (మరమ్మతు చేయబడినది)	ఈసామియాబజార్	400	2000	M. T. C. T.	30	20,000	100/-	బేరము ఉన్నది.
14.	పాత దేవిడి	ఈసామియాబజార్ దగ్గర	2000	7000	M. T.	60	70,000	200/-	విభాగాలుగా అమ్మవచ్చు. భూమి విలువ రు. 25/- చ॥ గ॥
15.	చిన్న ఇల్లు	ఖైరతాబాద్	275	450	M. T.	2	12,000	110/- (ఖాళీగా స్వాధీనం)	
16.	పాత ఇల్లు	త్రూప్ బజార్	2000	—	—	—	60,000	— —	నాలుగు చిన్న ఇల్లు కట్టు కొనుటకు స్థలం.
		-:మ ళ్లీ లు:-							
17.	మూడు మళ్లీలు మరియు ప్లాట్	సిద్దెంబర్ బజార్, మైన్‌రోడ్	810	1800	S. A.	20	65,000	350/-	నిఖరం.
18	,,	,,	190	1710	S. A.	20	50,000	200/-	నిఖరం.
19.	నాల్గు మళ్లీలు మరియు ప్లాట్	సిద్దెంబర్ బజార్, బట్టలదుకాణముల లైను	225	2250	M. T.	25	40,000	250/-	బేరము ఉన్నది.

వ్యాజ్యములకు ఎట్టి సంబంధము లేకుండాఉన్న స్వస్థిరమైన చిరచరాస్తులను పొందదలచిన వారందరు ముఖ్యముగా గమనించవలెను. మీ ఆదాయము మీ రసజ్ఞతను అనుసరించి మీ ఇష్టమైనవి ఎన్నుకొనవచ్చును. మేము మా ఆఫీసువద్ద మీకు సరియైనసేవ చేయుటకు ఎల్లప్పుడు సంసిద్ధులము.

ప్రతిరోజు సా॥ 5-30 గం. నుంచి 8-30 గంటల వరకు ఎవరుగాని తనఖి చేయదలచినను లేక వివరములు పొందదలచినను సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్ కార్యాలయములో స్వయముగా సంప్రదింపులు జరుపవచ్చును.

ఎవరుగాని వారి చిరచరాస్తులను సరియైన ధరలకు అమ్మదలచిన, సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్‌వారు సేవచేయుటకు సంసిద్ధులు.

మీ అభిమానులు:- సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్
లిబర్టీరోడ్, హిమాయత్‌నగర్ హైద్రాబాద్ (ఆం.ప్ర)

పొడియక్షరములు:

S. A. ... Sack Arch. R. C. C ... Cement Concrete. M. T. ... Madras Terrace
G F. ... Ground Floor. F. F. ... First Floor. C. T. ... Country Tiles
Z. S. ... Zinc Sheet. Ma. T. ... Manglore Tiles.

(Bahar)

8-9-61 నుండి మ్యాట్నీతో ప్రారంభం!

ఉత్తమనటీనటవర్గంతోనూ, కడుపుబ్బ నవ్వించే దృశ్యాలతోనూ, కమనీయమైన డ్యాన్సులతోనూ, కమ్మని పాటలతోనూ నిండిన చిత్రం

శ్రీ సారథి స్టూడియోస్ వారి:

కలసివుంటే కలదు సుఖం

దర్శకత్వం: తాపీచాణక్య.

ఎన్. టి. రామారావు, సావిత్రి, రంగారావు, రేలంగి, హరనాథ్, గిరిజ, హేమలత, సూర్యకాంతం.

కమల్ హైద్రాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్. శ్రీనివాస్ వరంగల్.

ఆటలు: 2-00, 6-00, 9-30 గం॥

—నవయుగ.

Edeted Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd at th Golkonda Printing Press Hyderada A. P.